జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php




సంపుటి 5 సంచిక 132 | హైదరాబాద్, మార్చి 04 శుక్రవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# ఉక్రెయిన్‌లో ఇండియన్ స్టూడెంట్స్ వెతలు..

## చలించిన ఆనంద్ మహీంద్ర.. సంచలన నిర్ణయం!



ఉక్రెయిన్: ఉక్రెయిన్ ఉడికిపోతుంది.. రష్యా దాడులతో ఉక్రెయిన్ అతకుతలం అయిపోతుంది. దిక్కుతోచని స్థితిలో ఉన్నారు అక్కడి ప్రజలు. సైన్యంతో ఉక్రెయిన్ పై విరుచుకుపడుతుంది రష్యా. ఈ యుద్ధంలో ఎంతో మంది సైనికులతోపాటు సామాన్యులు కూడా ప్రాణాలు విడిచారు. రెండు దేశాలు ఢీ అంటే ఢీ అన్నట్టుగా యుద్దానికి కాలుదువ్వుతున్నాయి. ఇప్పటికే వందల సంఖ్యలో ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహేంద్ర సంచలన నిర్ణయం తీసుకున్నారు. మహీంద్రా గ్రూపు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి ఆయన సిద్ధం అయ్యారు. భారతీయులు ఎక్కువగా మెడిసన్ కోసం ఉక్రెయిన్ కు వెళ్తుంటారు. ఇప్పుడు యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న మన దేశ విద్యార్థులను ఇండియాకు తరలిస్తున్నారు. విద్యార్థులను తరలించేందుకు ఆపరేషన్ గంగన్ ను ప్రభుత్వం చేపట్టింది. ఈ నేపథ్యంలో మహీంద్రా గ్రూపు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ నిర్మించాలని మహేంద్ర నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు తగు చర్యలు తీసుకోవాలంటూ మహీంద్రా యూనివర్సిటీ బాధ్యులకు సూచనలు చేశారు. ఈ విషయాన్ని స్వయంగా ట్విట్టర్ ద్వారా ప్రకటించారు ఆనంద్ మహీంద్రా. మన దేశంలో మెడికల్ కాలేజీలు లేవా.. ? ఎందుకు ఇంత మంది మెడిసన్ చదివేందకు వేరే దేశాలకు వెళ్తున్నారు.? ఈ విషయంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం మహీంద్రా యూనివర్సిటీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ పెట్టేందుకు అవకాశం ఉందా? అంటూ టెక్ మహీంద్రా చీఫ్ సీపీ గుర్నానిని ఆదేశించారు . ఇప్పుడు ఆనంద్ మహేంద్ర ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఒకవేళ మన దగ్గర మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తే ఎక్కడ చేస్తారు అన్నది ఇప్పుడు చర్చాంశం గా మారింది. అయితే మహీంద్రా యూనివర్సిటీ హైదరాబాద్‌లో ఉంది. దాంతో మెడికల్ కాలేజ్ కూడా హైదరాబాద్ లోనే ఏర్పటు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఢిల్లీ పర్యటనలో కేసీఆర్‌తో బీజేపీ ఎంపీ

# భేటీ.. మతలబేంటి..?







ఢిల్లీ: దేశంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ పాలనపై ప్రాంతీయ పార్టీలు విరుచుకుపడుతున్నాయి. సామాజిక న్యాయం, సమానత్వాన్ని సాధించేందుకు అన్ని పార్టీలు ఒక్క తాటిపైకి తీసుకువచ్చేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. జాతీయ స్థాయిలో పార్టీల నేతలు, పౌర సమాజ సభ్యులు, భావ సారూప్యత కలిగిన వ్యక్తులు, సంస్థలు ఉమ్మడి వేదిక పైకి రావాల్సిన అవసరం ఉందన్నారు కేసీఆర్. ఈ లక్ష్యాలను సాధించే దిశగా అన్ని పార్టీల, వివిధ ప్రజా సంఘాల నేతలతో సీఎం కేసీఆర్ సమావేశమవుతున్నారు. ఇటీవల వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలుసుకున్న కేసీఆర్.. ఢిల్లీ పర్యటనలో ప్రముఖులతోనూ భేటీ అవుతున్నారు. ఈక్రమంలో గురువారం ఢిల్లీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణాలో టీఆర్ఎస్ బీజేపీ ఉప్పు నిప్పులా మండిపోతుంటే ఢిల్లీలో మాత్రం సీఎం కేసీఆర్‌ను బీజేపీ ఎంపీ సుబ్రమణ్య స్వామి కలుసుకున్నారు. ఇటు సీఎం కేసీఆర్ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలతో విరుచుకు పడుతున్నారు. అలాగే స్వపార్టీ మీదనే బీజేపీ ఎంపీ సుబ్రమణ్య స్వామి కేంద్రాన్ని అనేక అంశాల్లో వ్యతిరేకిస్తుంటారు. ఈ క్రమంలో వీరిద్దరి భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. (మిగతా 2లో..)

# ఇబ్రహీంపట్నం కాల్పుల కేసును ఛేధించిన పోలీసులు..

### మట్టారెడ్డి సహా ఐదుగురి అరెస్ట్



ఇబ్రహీంపట్నం : తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం కాల్పుల కేసును రాచకొండ పోలీసులు ఛేధించారు. రెండు రోజుల వ్యవధిలో కీలక నిందితులను అదుపులోకి తీసుకున్నారు. రియల్టర్లు శ్రీనివాసరెడ్డి, రాఘవేందర్ రెడ్డి లను దుండగులు ఇబ్రహీంపట్నం కర్ణగూడ వద్ద తుపాకులతో కాల్పులు జరిపారు. ఈ జంట హత్యల కేసులో మొత్తం ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు రాచకొండ పోలీసులు తెలిపారు. మట్టారెడ్డి గ్యాంగ్ ఈ హత్యలకు పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. సపారీ గ్యాంగ్ సాయంతో మట్టారెడ్డి ఈ హత్య చేయించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో మట్టారెడ్డి, నవీన్ తోపాటు మరో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి ప్రశ్నిస్తున్నారు. వీరిని సాయంత్ర మీడియా ముందు ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. అల్మాస్‌గూడకు చెందిన శ్రీనివాస్ రెడ్డి రెండు నెలల క్రితం ఇబ్రహీంపట్నంలో రాఘువేందర్ రెడ్డితో కలిసి పదెకరాల ల్యాండ్ కొన్నాడు. కానీ అప్పటికే ఆ భూమి తనదేనంటూ మట్టారెడ్డి కబ్జా చేశాడు. ఈ విషయంలో వీరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. (మిగతా 5లో..)

# నిజాం షుగర్ ఫ్యాక్టరీ కోసం..

# ప్రారంభమైన రైతు మహాధర్నా



జగిత్యాల ప్రతినిధి/మెట్‌పల్లి, : డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో గురువారం రైతు మహా పాదయాత్ర ప్రారంభమైంది. మల్లాపూర్ మండలం ముత్యంపేట నుండి నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గంజ్ వరకు రైతు పాదయాత్ర కొనసాగ నుంది. పసుపు పంటను కేంద్ర మద్దతు ధరల జాబితాలో చేర్చి పదిహేనువేల రూపాయలు మద్దతు ధర ప్రకటించాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి ఆదుకోవాలని, పసుపుబోర్డు ఏర్పాటు– చేయాలని, డబ్బా ట్రేడింగ్ నుండి పసుపు పంటలను తొలగించాలని రైతులు డిమాండ్ చేశారు. అదేవిధంగా మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీలు తిరిగి పునరుద్ధరించాలని, వరి, మొక్కజొన్న పంటలను యధావిధిగా కొనుగోలు చేయాలని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలని, యాసంగి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. రైతులు పండించిన ప్రతి పంటలకు ప్రభుత్వాలు గిట్టు–బాటు– ధరలు కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, పసుపు పంటలకు క్వింటాలకు రూ. 15 వేలు చెల్లించాలని, ఎర్ర జొన్నలను క్వింటాలుకు రూ.4,500 రూపాయల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాగా ముత్యంపేట లో ప్రారంభమైన రైతుల పాదయాత్ర వేంపేట గ్రామం మీదుగా మెట్ పల్లి, మేడిపల్లి, గండి హనుమాన్ నుంచి నిజామాబాద్ వరకు కొనసాగనుంది.రైతు పాదయాత్రకు భారీ బందోబస్తు.రైతు పాదయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జగిత్యాల జిల్లా ఎస్పీ సింధూ శర్మ ఆదేశాల మేరకు మెట్ పల్లి డీఎస్పీ రవీందర్ రెడ్డి నేతృత్వంలో సర్కిల్ పరిధిలోని పోలీసులు అవసరమైన బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్య వేదిక జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పన్నాల తిరుపతి రెడ్డి, చెరుకు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణ రెడ్డితో పాటు– జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన రైతులు, రైతు ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా సైనిక జనరల్ హతం!



ఉక్రెయిన్ :ఉక్రెయిన్ ప్రధాన నగరాలను చేజిక్కించుకునేందుకు గత వారం రోజులుగా తీవ్రంగా దాడులు చేస్తున్న రష్యా సేనలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రష్యా సైనిక మేజర్ జనరల్ ఆండ్రీ సుఖోవెట్ స్కీ ఉక్రెయిన్ దాడుల్లో చనిపోయినట్లు తూర్పు యూరప్ కు చెందిన అతిపెద్ద మీడియా సంస్థ నెక్స్టా ట్వీట్ చేసింది. ఉక్రెయిన్ పై రష్యా సేనలు దండయాత్ర ప్రారంభించిన తర్వాత... జనరల్ స్థాయి అధికారి చనిపోవడం ఇదే మొదటి సారి. ఇప్పటికే రష్యన్ సైనికులు ఉక్రెయిన్ లో తాము ఎవరిపై పోరాడాలో తెలియక తీవ్ర వేదనకు గురవుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. మరోవైపు, ఉక్రెయిన్ బలగాలు ఏమాత్రం వెనక్కి తగ్గకుండా.. పట్టుదలతో పోరాడుతూ తమ భూభాగాన్ని కాపాడుకునేందుకు ప్రాణాలను కూడా లెక్కచేయడంలేదు.



# టీఆర్ఎస్ పార్టీ 'మహిళా దినోత్సవ వేడుకలు'

హైదరాబాద్: ఈ నెల 8వ తేదీన మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మూడు రోజుల పాటు పెద్దఎత్తున మహిళా దినోత్సవ సంబరాలు జరపాలని పార్టీ శ్రేణులకు టీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది. మార్చి 6,7,8 తేదీల్లో 'మహిళా బంధు కేసీఆర్' పేరిట ఈ కార్యక్రమాలను నిర్వహించాలని టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను, నేతలను ఆదేశించింది. మార్చి 6న కేసీఆర్ కు రాఖీ కట్టడం, పారిశుద్ధ్య కార్మికులు, డాక్టర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, డ్వాక్రా సంఘాల లీడర్లకు సన్మానం, థాంక్యూ కేసీఆర్ పేరిట (మిగతా 5లో..)

# ఎర్ర బంగారం..

## రాష్ట్ర మార్కెట్ల చరిత్రలోనే ఆల్‌టైం రికార్డు రూ.32,000



హైదరాబాద్ :రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్లలో ఎర్ర బంగారం అయిన మిర్చి ధర రికార్డు స్థాయిలో పలుకుతోంది.. వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి ధర పైపైకి దూసుకెళ్లింది. గురువారం దేశీ రకం మిర్చి క్వింటాల్‌కు రాష్ట్ర మార్కెట్ల చరిత్రలోనే తొలిసారి గరిష్టంగా రూ.32,000 ధర పలికింది. తేజ రకానికి రూ.18,000, వండర్‌హాట్‌కు రూ.20,000, యూఎస్ 341 రకానికి రూ.23,500, దీపిక రకానికి రూ.20,000, దేవునూరి డీలక్స్ రూ.23,000, 1048 రకానికి రూ.18,200, 334 రకానికి రూ.17,500, తాలు రకానికి రూ.9,000 ధర లభిస్తోంది. మరోవైపు ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు ఈ సీజన్‌లోనే అత్యధికంగా 80 వేల మిర్చి బస్తాలు అమ్మకానికి రావడం గమనించాల్సిన విషయం..కాగా, రెండో కోత చేతికి రావడంతో రైతులు పంటను మార్కెట్‌కు తరలిస్తున్నారు. ఈసారి మిర్చి దిగుబడులు తక్కువగా ఉన్నప్పటికీ మార్కెట్‌లో ఆశించిన మేరకు ధర రాకపోవడంతో కొంతకాలంగా రైతులు నిరాశలో ఉన్నారు. కొద్దిరోజుల క్రితం వరంగల్లోని ఏనుమాముల మార్కెట్‌లో ఆందోళన కూడా నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే తాజాగా అత్యధిక ధర పలకడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

# ఆదిలాబాద్ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సదుపాయాలు: మంత్రి హరీశ్?



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, : వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేందుకే సూపర్‌స్పెషాలిటి ఆసుపత్రిని ఏర్పాటు చేశామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. గురువారం అటవీశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్యే జోగు రామన్నతో కలిసి రూ. 150 కోట్లతో నిర్మించిన సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించారు. జి ల్లాలోని గిరిజన ప్రాం తాలకు మెరుగైన వైద్య సేవలు విస్తరిస్తామని బస్తీ దవఖానాల్లోను సౌకర్యాలు మెరుగుపరుస్తా మన్నారు. (మిగతా 5లో..)



# ఆగ్రహించిన మహిళలు.. ఎమ్మెల్యే ఇంటి ముందు ఆందోళన

## ఎమ్మెల్యే కొడుకువిజిత్ రావు క్షమాపణ చెప్పాలని డిమాండ్

## పోలీసుల జోక్యంతో శాంతించిన మహిళలు



మంచిర్యాల బ్యూరో, మార్చి 03, ప్రజాపాలన :మంచిర్యాల శాసనసభ్యుడు నడిపెల్లి దివాకర్ రావు తనయుడు విజిత్ రావు చేసిన అనుచిత వ్యాఖ్యల కాంగ్రెస్ మహిళలు కన్నెర్ర చేశారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పై చేసిన తప్పుడు వాక్యాలు కు బేషరతుగా నడిపెల్లి విజిత్ రావు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్తలు గురువారం ఎమ్మెల్యే ఇంటిని పెద్ద సంఖ్యలో ముట్టడించారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు ఇంట్లో దాక్కోవడం తో స్థానిక పోలీసులు రక్షణ కల్పించారు. నియోజకవర్గంలోని మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మంచిర్యాల కు చేరుకొని ఒక్కసారిగా ఎమ్మెల్యే నివాసం కు బయల్దేరారు. ఎమ్మెల్యే ఇంటి గేటు లోపలికి వెళ్లారు. ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో ఇంటి ముందు మహిళా కార్యకర్తలు బైఠాయించారు. ఎమ్మెల్యే ఆయన తనయునికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సురేఖ పై చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**విజిత్ రావు దిష్టిబొమ్మ దగ్ధం**

ఎమ్మెల్యే ఇంటిముందు మహిళలు ఆందోళన చేస్తున్న క్రమంలో కొంత మంది కార్యకర్తలు విజిత్ రావు దిష్టిబొమ్మను రహదారిపై దగ్ధం చేశారు. మహిళల ఆందోళనలు , కార్యకర్తల నినాదాల తో ఆ ప్రాంతం అట్టుడికి పోయింది. పోలీసులు చాకచక్యంగా వ్యవహారించి ఆందోళనలు విరమించే సమయంలో మరికొందరు టీఆర్ఎస్ కార్యకర్తలు అసందర్భంగా రెచ్చిపోయారు. కాంగ్రెస్ డౌన్ డౌన్ , పిఎస్ఆర్ డౌన్ డౌన్ అని నినాదాలు చేయడంతో వెనక్కి తగ్గి వెళ్ళిపోతున్న మహిళలు వెనక్కి తిరిగి వచ్చారు. టిఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలకు ప్రతినినాదాలుచేస్తు ఆందోళన కు దిగారు. మహిళలపై అనుచితంగా మాట్లాడుతే చెప్పులతో కోడతామంటూ పాదరక్షలను చూపుతూ అవేశంతో ఊగిపోయారు. సర్దుమణిగి పోతున్న ఆందోళన మళ్ళీ మొదటి కి రావడం పోలీసులకు ఇబ్బందులు కలిగించాయి. ఎమ్మెల్యే తనయుడు సురేఖపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు రజిత పట్టణ అధ్యక్షురాలు హేమలత డిమాండ్ చేశారు. మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని వారు హితవు పలికారు.



**చాకచక్యంగా వ్యవహారించిన పోలీసులు**

ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించారని తెలియడంతో పెద్ద సంఖ్యలో పోలీసులు ఎమ్మెల్యే నివాసం కు బందోబస్తు కోసం చేరుకున్నారు. మంచిర్యాల ఏసిపి రష్మీ పెరుమాళ్ నేతృత్వంలో పోలీసులు కాంగ్రెస్ మహిళా కార్యకర్తలను వారించే ప్రయత్నం చేశారు. పట్టణ సిఐ నారయణ నాయక్ తన సిబ్బంది తో ఎమ్మెల్యే ఇంటి గమ్మంవద్ద ఆందోళన కారులను వారించగి ఏసిపి రష్మీ పెరుమాళ్ మహిళ నాయకు రాళ్ళను కలిసి ఆందోళన విరమింప చేయడానికి తీవ్రంగా ప్రయత్నించారు. మహిళా కానిస్టేబుల్ లు తక్కువగా ఉండటం వందల్లో ఆందోళన కారులు ఉన్నప్పటికి ఆందోళన చేయిదాటి పోకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు. మరోవైపు ఎమ్మెల్యే ఇంటికి మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు వచ్చి ఆందోళన చేస్తున్నారని సమాచారం అందడంతో టీఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్యే నివాసంకు చేరుకుని ఆందోళన కు దిగినప్పటికి పోలీసులు ఓర్పు తో ఆందోళ విమింపజేశారు.

## వీరమాచినేని శ్రీనివాసరావు అకాల మృతిపట్ల కూరపాటి తీవ్ర దిగ్భ్రాంతి



మధిర మార్చి 3 ప్రజా పాలన ప్రతినిధి : తెలుగుదేశంఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు విషయం తెలిసి కూరపాటి వీరమాచినేని భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్ర పాల్గొని అంత్యక్రియల కార్యక్రమంలో పాలుపంచుకున్నారు వారితో పాటు రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం రాష్ట్ర టీడీపీ కార్యదర్శి చేకూరి శేఖరబాబు జిల్లా నాయకులు గుత్తా సీతయ్య వంగాల రామకోటి మల్లాది హనుమంతరావు మార్నీడు పుల్లారావు రావుట్ల సత్యనారాయణ తదితర టిడిపి నాయకులున్నారు దివంగత వీరమాచి నేని శ్రీనివాస్ అంతిమ యాత్ర, అంత్యక్రియల కార్యక్రమంలో తెలుగుదేశం శ్రేణులతో పాటు మహిళలు రాజకీయాలకు అతీతంగా అన్నిపార్టీల వారు అన్నివర్గాలవారు అత్యధికసంఖ్యలో పాల్గొన్నారు.

## 5వ రోజు పాదయాత్ర

**విజయవంతం కోరుతూ పాలేరు కాంగ్రెస్ నాయకులు..**



పాలేరు మార్చి 3 ప్రజా పాలన ప్రతినిధి : యాత్రలో భాగంగా మధిర నియోజకవర్గ వంంది గొండ్ మండలం లో మల్లు భట్టివిక్రమార్క గారి తో కలిసి పాదయాత్ర లో పాల్గొన నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈకార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని నేలకొండపల్లి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య చిన్న నాయక్ బోయిన వేణు నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు యాతాకుల శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజనులకు శ్రీపాదరావు సేవలు మరువలేనివి: స్నేహ సంస్థల చైర్మన్ కటికల శివ భాగ్యారావు





హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి) :మాజీ స్పీకర్ దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాదరావు 85వ జయంతి కార్యక్రమం హైద్రాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన పేరిట వివిధ రంగాలలో ప్రముఖులకు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంథని శాసన సభ్యులు,శ్రీపాదరావు తనయుడు, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... తన తండ్రి స్పీకర్ గా పలు విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని అన్నారు. వారు ముఖ్యంగా అసెంబ్లీలో రీకాల్ వ్యవస్థను తీసుకువచ్చేందుకు చేసిన కృషి అజరామరం అన్నారు. అనంతరం పురస్కార గ్రహీత స్నేహ సంస్థల చైర్మన్,పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి జాతీయ కన్వీనర్ డా. కటికెల శివభాగ్యారావు మాట్లాడుతూ బహుజనులకు మాజీ స్పీకర్ శ్రీపాదరావు చేసిన సేవలు అమోఘమని అన్నారు. అలాగే వారి తనయుడు శ్రీధర్ బాబు చేస్తున్న ప్రజాసేవ కొనియాడదగినదని తెలిపారు. అనంతరం ముఖ్య అతిధులుగా డా. ఎస్. వేణుగోపాల్ హాజరై ప్రసంగించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,అంజన్ కుమార్ యాదవ్, ఎం వి ఆర్ శాస్త్రి,డా. శ్రీనివాస్ మందా తోపాటూ పురస్కార గ్రహీతలు నరేష్ యాదవ్, ప్రొఫెసర్. ఎం. సురేష్, డా. టి. ప్రభాకర్ పాల్గొన్నారు.

## గుండె జబ్బులకు చెక్ పెట్టండిలా!

Vj health info 07

మన జీవన విధానం మరియు ఆహార పదార్థాల వినియోగం మన అన్ని గుండె సమస్యల వెనుక ప్రధాన కారణం. మీరు స్థానికంగా పండించిన కూరగాయలు, తృణధాన్యాలు, ఆరోగ్యకరమైన నూనెలను సెలెక్ట్ చేసుకోవడానికి చికెన్, గుడ్లు, మాంసం, కాయధాన్యాలు వంటి ప్రోటీన్ కలిగిన ఆహార పదార్థాలను, మీ ఆహారంలో పాలు, పాల ఉత్పత్తులతో సహా చేర్చవచ్చు. రోజులో కనీసం 45 నిమిషాలు వ్యాయామం చేయడం లేదా ఇంటి నుండి పనిచేసేటప్పుడు ఇంట్లో తిరగడానికి ప్రతి అవకాశాన్ని తీసుకోవడం, ఒక నడకకు వెళ్లడం మరియు మైక్రో-వర్కౌట్స్‌లో పాల్గొనడానికి రోజుకు 10,000 అడుగులు భరోసా ఇవ్వడం వల్ల ఏ రకమైన గుండె జబ్బులు అయినా తగ్గుతాయి.



## కార్యకర్త కన్నీరు తుడిచి కష్టాన్ని తీర్చిన మాజీ ఎంపీ పొంగులేటి



బోనకల్, మార్చి 3 ప్రజా పాలన ప్రతినిధి : మండల పరిధిలోని గోవిందపురం ఏ గ్రామానికి చెందిన మహిళ చేతికష్టం మీద బతికే ఆమెను విధి చిన్నచూపు చూసింది. రెక్కాడితేగాని డొక్కాడని ఆమెకు మోయలేని భారాన్ని తెచ్చిపెట్టింది. నాకు దిక్కెవరురా అని ఎదురుచూస్తున్న ఆ అభాగ్యురాలికి పిలువని దేవుడు ఇంటికి వచ్చి వరమిచ్చాడు. ఆమె కన్నీరు తుడిచి, నీ కష్టం తీర్చుతానని అభయమిచ్చాడు. వివరాల్లోకి వెళితే బోనకల్ మండలం గోవిందపురం (ఏ) గ్రామానికి చెందిన వడ్డెబోయిన మంగతాయి కూలిపని చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. అనుకొని ప్రమాదంలో ఆమె కుడి బుజానికి గాయం అయ్యింది. పెద్దాసుపత్రిలో వైద్యం చేయించుకొనుటకు, చేతిలో చిల్లిగవ్వ లేదు. ఏమి చేయాలో తెలియక, ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక తనలో తానే మధనపడుతూ రోదిస్తోంది. అదే సమయంలో మండల పర్యటనకు విచ్చేసిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తన కష్టాన్ని, ఆర్థిక ఇబ్బందులను ఆమె చెప్పుకుంది. మంచితనానికి మారుపేరు అయిన మాజీ ఎంపీ ఆమె వైద్య ఖర్చులను పూర్తిగా తానే భరిస్తానని హామీ ఇచ్చారు. వెంటనే వైద్యానికి కావలసిన ఏర్పాట్లు చేయవలసిందిగా తన సిబ్బందికి చెప్పారు. స్పందించిన సిబ్బంది గత వారం ఆమెను ఆపరేషన్ కు పంపి ఆపరేషన్ చేయించారు. పూర్తి ఆరోగ్యంతో గురువారం ఆమె ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఆమె మాట్లాడుతూ మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తాను జీవితాంతం రుణపడి ఉంటానని, తనకు చేసిన సాయాన్ని జీవితంలో ఎప్పటికీ మరచిపోనని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఉమ్మినేని కృష్ణ, భాగం నాగేశ్వరరావు, షేక్ పకీర్ సాహెబ్ పాల్గొన్నారు.

## భట్టి పాదయాత్రలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు, చిరు వ్యాపారులు



బోనకల్, మార్చి 3 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో బోనకల్ మండల కాంగ్రెస్ నాయకులు, చిరు వ్యాపారులు పాల్గొన్నారు. అనంతరం ఆర్ ఓ బి బ్రిడ్జి క్రింద జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులు పాదయాత్రలో పాల్గొని మల్లు భట్టి విక్రమార్క ని కలిసి ఆర్ ఓ బి బ్రిడ్జి కింద ఎప్పటి నుంచో వ్యాపారం చేసుకుంటున్న మమ్మల్ని బడ్డీ కొట్లు తీసివేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని అన్నారు. నిత్యం వ్యాపారం చేసుకొని బతికే వాళ్ళం ఇప్పుడు బడ్డీ కోట్లను తీసివేస్తే మేము ఎలా బ్రతకాలని, మా పిల్లలను మా కుటుంబాలను ఎలా పోషించాలని, కరోనా నుండి బయటపడి వ్యాపారం చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్న తరుణంలో మాకు మీరే న్యాయం చేయాలని , మాబడ్డి కోట్లను తీయకుండా కలెక్టర్ తో మాట్లాడాలని, పాదయాత్రలో సీఎల్పీ నేత బట్టి విక్రమార్కను బోనకల్ చిరు వ్యాపారులు అందరూ కలిసి వినతిపత్రం ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, డిసిసి కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్, చొప్పకట్లపాలెం సర్పంచ్ ఎర్రం శెట్టి సుబ్బారావు, బోనకల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మరీదు శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి రాకకు ముస్తాబవుతున్న జిల్లా హాస్పిటల్



మంచిర్యాల టౌన్, మార్చి 3 , ప్రజా పాలన: మంచిర్యాల జిల్లా హాస్పిటల్ ,మెడికల్ కళాశాలను సందర్శించుట రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శుక్రవారం రోజు వస్తున్నారని ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర మంత్రి వస్తున్నారని ఎన్నడూ లేని విధముగా జిల్లా ఆస్పత్రి లో పలు రిపేర్లు చేస్తు,గోడలకు రంగులు అద్దుతున్నారు , నిత్యం జిల్లా హాస్పిటల్ లో జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వస్తుంటారు,వారికి కనీసం మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉండవు,వారికి సరిపడా పడకలు, డాక్టర్, నర్సులు, క్లీనింగ్ సిబ్బంది,త్రాగు నీరు, పార్కింగ్ స్థలం కూడా ఉండదు, హాస్పిటల్ కు వచ్చే వారికి సరిపడా సిబ్బంది లేక ఉన్న సిబ్బంది రోగులను సరిగా పడించుకోడం లేదని రోగుల తరుపు వారు నిత్య గొడవలు చేస్తున్న పట్టించుకొనే వారు లేరు కానీ మంత్రి వస్తున్నాడని ఓ పి వేళ లో సహితం పనులు సాగిస్తూ వచ్చేవారికి ఇబ్బందులకు గురి చేస్తున్నారు, ఇంత శుభ్రత పట్టింపు అన్ని వేళల్లో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## నిర్లక్ష్యం విలువ చిన్నారి నిండుప్రాణం...

**పిల్లలు చంపుకునేంతగా కొట్టుకుంటున్నా పట్టించుకోని స్కూల్ యాజమాన్యం...**

**కృష్ణానగర్ సాయి కృపా స్కూల్ ఘటనలో తప్పెవరిది?**




హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :తల్లిదండ్రులు అల్లారుముద్దుగా చూసుకునే తమ పిల్లల్ని నమ్మకంగా బయటికి పంపేది ఒక్క స్కూల్ కు మాత్రమే అటువంటి పాఠశాల లే పిల్లల పాలిట మృత్యుపాశాలుగా మారితే ఆ తల్లుల గుండె కోత వర్ణనాతీతం. కృష్ణానగర్ లోని సాయికృపా స్కూల్ ఘటన ఇందుకు తార్కాణంగా నిలుస్తుంది. పదవ తరగతి విద్యార్థులు కొట్టుకుని ఒక విద్యార్థి మరణించేంత వరకు పాఠశాల యాజమాన్యం ఏం చేస్తుందని ప్రశ్నిస్తున్నారు స్థానికులు. ఇటువంటి ఘటనల వల్ల పిల్లల్ని బడులకు పంపాలంటే తల్లిదండ్రులు ఆలోచించాల్సిన పరిస్థితి. అసలు స్కూల్ ఆవరణని పరిశీలిస్తే ఆ స్కూల్ కు పర్మిషన్ ఎలా ఇచ్చారన్న అనుమానం కలగక మానదు. కృష్ణా నగర్ అంటేనే కష్టజీవులు ఎక్కువగా నివసించే ప్రాంతం. తల్లిదండ్రులు కష్టపడి సంపాదించి తమ పిల్లలు గొప్పగా చదువుకోవాలని స్కూళ్లకు పంపిస్తే స్కూల్ యాజమాన్యాలు వ్యాపార కాంక్షతో పాఠశాలలను నడపడం దయనీయం అంటున్నారు స్థానికులు. ఇలాంటి బడులపై నిఘా పెట్టాల్సిన అధికారులు, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన స్థానిక నాయకులు చోద్యం చూస్తున్నారా అని ప్రశ్నిస్తున్నారు ప్రజానీకం. గొడవ సద్దుమణిగేలా చేయడం కాకుండా ఇకనైనా విద్యా శాఖ అధికారులు ప్రతీ స్కూల్ ని పర్యవేక్షించి కనీస వసతులు లేని బడులను సీజ్ చేయాలని కోరుకుంటున్నారు జనం.

## ప్లాస్టిక్ వద్దు వస్త్ర సంచులు ముద్దు - శివాలయం మాజీ చైర్మన్ మధిర సేవా సమితి ఉపాధ్యక్షుడు కోమటిడి, శ్రీనివాస్ కోన మోహన్ రావు



మధిర మార్చి 3 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో సత్యసాయి ట్రస్ట్ మహాశివరాత్రిలో రామభక్త సీతయ్య కళా పరిషత్ నిర్వాహకులు బాబ్లా ఆర్థిక సహకారంతో జూట్ మరియు క్లాత్ తో తయారు చేసిన క్లాత్ బ్యాగ్ లను సత్యసాయి ట్రస్ట్ ప్రజలకు సామజిక సేవకులు కోమటిడి శ్రీనివాసరావు చేతులు మీదుగా సత్యసాయి ట్రస్ట్ వారికి కి అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా కోమటిడి శ్రీనివాస్ కోన మోహన్ రావు మాట్లాడుతూ పర్యవరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తొడ్పడాలని, ప్లాస్టిక్ నివారించి క్లాత్ సంచులను ఉపయెగించు కోవాలని తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో, కళాకారులు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్ రావు నిర్వహకులు బాబ్ల, బంజారా కాలనీ రామ భక్త సీతయ్య కళా పరిషత్ మధిర ను సంప్రదించవచ్చును అని తెలిపి నారు .

## భేటీ.. మతలబు ఏంటి..?

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీగా ఏప్రిల్ 24తో సుబ్రమణ్య స్వామి పదవీ కాలం ముగుస్తుంది. ఈ క్రమంలో కేంద్రాన్ని వ్యతిరేకించే సీఎం కేసీఆర్‌తో ఆయన భేటీ కావటంతో ఆసక్తికరంగా మారింది. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో సుబ్రమణ్యస్వామి కేసీఆర్ తో భేటీ కావటం మరింత ప్రాధాన్యతకు సంతరించుకుంది. భేటీ కేసీఆర్ ను బీజేపీ ఎంపీ సుబ్రమణ్య స్వామి తో పాటు బికేయు రైతు సంఘం నేత రాకేష్ టికాయత్ సహా పలువురు పలువురు జాతీయ నేతలు కలిశారు. వారి మధ్య గంటన్నరకు పైగా భేటీ అయ్యి కీలక అంశాలపై చర్చించారు. ఢిల్లీలోని తుగ్లక్ రోడ్ 23 లో ఉన్న కేసీఆర్ నివాసంలో కేసీఆర్ ను వీరు సమావేశమయ్యారు. బీజేపీ వ్యతిరేక కూటమి కి ఏర్పాట్లు జరుగుతున్న వేళ కేసీఆర్ సుబ్రమణ్య స్వామి సహా జాతీయ నేతలతో సమావేశమైన కేసీఆర్ జాతీయ రాజకీయ అంశాలు, బీజేపీ విధానాలు,ప్రత్యామ్నాయ కూటమి ఏర్పాటు, రైతు ఉద్యమం లో చనిపోయిన రైతులకు తెలంగాణ ప్రభుత్వ పరిహారం అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉన్నట్లుగా సమాచారం. పీపుల్స్ ఫ్రంట్ అని సీఎం కేసీఆర్ చెబుతున్న థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు లో భాగంగా కేసీఆర్ ఎన్డీయేతరు నాయకులను వరసగా కలుస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఇటీవల మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్ ఠాక్రేతో పాటు ఎన్సీపీ అధినేత శరద్ పవార్ ను కలిశారు. మరోవైపు తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, కేరళ సీఎం పినరయి విజయన్, బెంగాల్ సీఎం మమతా బెనర్జీలతోనూ మంతనాలు జరుపుతున్నారు కేసీఆర్. అటు మాజీ ప్రధాని హెచ్ డీ దేవెగౌడ కూడా కేసీఆర్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఇదిలా ఉంటే తాజాగా ఢిల్లీకి వెళ్లిన కేసీఆర్.. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ని కలువనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు కేసీఆర్ ని కలిసేందుకు జాతీయ నాయకులు క్యూ కడుతున్నారు. దీంట్లో భాగంగానే ఇవాళ వారణాసిలో బెంగాల్ సీఎం మమత బెనర్జీ, ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. అక్కడికి కేసీఆర్ కూడా వెళ్లనున్నట్టు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో కేసీఆర్ నేతల వరుస భేటీలు కీలకంగా మారాయి.

# పూలే, అంబేద్కర్ రాజ్యాధికార సమితి వార్తలు

## జై భీమ్!!

మిత్రులారా!!
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
(PARS)ప్రధాన ఆశయము లు..
1 బిసి.సీఎం కావాలని
2.మహిళలకు అన్నిటి లో 50% వాటా ఉండాలని
3. రిజర్వేషన్ వద్దు,జనాభా ప్రాతిపదికన రెప్రజంటేషన్ కావాలి
4.5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఉండాలని
5. SC,ST,Muslim,క్రిష్టియన్, బుదిస్ట్ లకు ప్రత్యేక అసెంబ్లీ నియోజకవర్గాలు రావాలి
6.సమతా కులం కావాలని
ఈ ఆశయాలు నచ్చిన వారు వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి సమర్థిస్తూ బహుజన రాజ్యాధికార ఏర్పాటులో భాగస్వాములు కావాలని కోరుతున్నాం.
https://ambedkarrajaneethi.com/
http:// puleambedkar rajyadhikarasamithi.com/
బహుజన రాజ్యాధికారం కోరుకునే ప్రతి ఒక్కరికి ఆహ్వానం
Sivabhagyarao bahujan IRS vrs
National convenor
గూడూరు సీతామహాలక్ష్మి బహుజన,AP Incharge ,CWC member,PARS

## పార్స్ ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులుగా షేక్ హుస్సేనయ్య



మార్చి 03 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులుగా షేక్ హుస్సేనయ్య నియమితులయ్యారు. ఈ మేరకు కడప పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ జాకట విజయ్ శేఖర్, ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులుగా షేక్ హుస్సేనయ్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అధ్యక్షులుగా షేక్ హుస్సేనయ్య, రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా షేక్ హుస్సేనయ్యను సిడబ్ల్యూసి మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ పార్స్ ఇంచార్జి గూడూరు సీతామహాలక్ష్మి అభినందనలు తెలియజేశారు షేక్ హుస్సేనయ్య నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## అంతర్జాతీయ దినోత్సవం సందర్బంగా మహిళలకు ఆటలపోటీలు

మందమర్రి మార్చి 3ప్రజాపాలన ప్రతినిది: మందమర్రి ఏరియాలో మార్చి 8న అంతర్జాతీయ దినోత్సవం సందర్బంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లుగా పర్సనల్ మేనేజుర్ తెలిపారు. ఈ పోటీలు రామకృష్ణపూర్, మందమర్రి, కాసిపేట, సోమగూడెం, బెల్లంపల్లి, మహిళలలకు ఆటలు త్రో బాల్, మ్యూజికల్ బాల్, (గ్రూప్ డాన్స్, ((గ్రూప్ 6గురు సభ్యుల సమయం 5నిమిషాలు, స్కిట్ (గ్రూప్ 6గురు సభ్యుల సమయం 6నిమిషాలు) పోటీలు మందమర్రి ఎల్లందు క్లబ్ లో తేది 07.03.2022 ఉదయం 9.30గంటలకు సింగరేణి సేవా సమితి అధ్యక్ష్యురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్ చే ప్రారంబించబడునని తెలిపారు, మహిళలందరూ కోవిడ్ నిబందనలు పాటిస్తూ ఆటలలో పాల్గొనాలని కోరారు.

## వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేసిన జియం చింతల శ్రీనివాస్




మందమర్రి మార్చి 3ప్రజాపాలన ప్రతినిది: సివిరామన్ జయంతి సందర్బంగా విద్యార్దులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్దులకు జియం చింతల శ్రీనివాస్ బహుమతి ప్రదానం చేసారు. భారత్ కా ఆజాది కి అమృత్ మహోత్సవ కార్యక్రమం సందర్బంగా సింగరేణి హౌస్కూల్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅథిదిగా చింతల శ్రీనివాస్ పాల్గొని సివిరామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు, ఈ సందర్బంగా గత నెల సివిరామన్ జయంతి సందర్బంగా విద్యార్దులకు సైన్స్ డే నిర్వహించారు. ఈ సైన్ డే లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్దులకు బహుమతి ప్రదానం చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్దులకు పాఠ్యపుస్తకాలు బోధించడంతో పాటు ప్రయోగాత్మకంగా వారికి వివరించినట్లు అయితే మంచి ఫలితాలు ఉంటాయని ఆయన అన్నారు. సివిరామనన్ సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా పియం ఎస్ వరప్రసాద్, సీనియర్ పిఒ మైత్రేయ బందు, పాఠశాల ప్రధానోపాద్యయుడు సందర్ రావు, ఉపాద్యాయులు, విద్యార్దినీ విద్యార్దులు పాల్గొన్నారు.

## గుట్ట రాజరాజేశ్వర స్వామి రథోత్సవం...




బీరుపూర్, మార్చి 03 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ తుంగూర్ గ్రామంలో శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు ఓం నమః శివాయ అంటూ అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడిసె శ్రీమతిజితేందర్ ఎంపీటీసీ అడెపు మల్లీశ్వరితిరుపతి బీరుపూర్ సర్పంచ్ గర్షకుర్తి శిల్పారమేష్ ప్యాక్స్ చైర్మన్ పోల్సాని నవీన్ రావు చైర్మన్ కొల్లూరి ప్రభాకర్ ఉప సర్పంచ్ పూదూరి రమేష్ గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే డా.సంజయ్ రాధిక దంపతులు



జగిత్యాల, మార్చి, 04 ( ప్రజాపాలన ప్రతినిధి): తిరుమల శ్రీవారిని గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ రాధిక దంపతులు దర్శించుకొని అనంతరం శ్రీ కాళహస్తీశ్వరున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినారు.

## జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కిసాన్ జిల్లా అధ్యక్షుడు కలెక్టర్ కు వినతి పత్రం



ఇబ్రహీంపట్నం మార్చి 3 ప్రజాపాలన ప్రతినిధి :బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జక్క రవీందర్ రెడ్డి మాట్లాడుతూ. జిల్లా వ్యాప్తంగా రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ ఖరీఫ్ పంటలు ఎక్కువ సాగు చేయడంతో వరి ధాన్యం ఎక్కువ వచ్చే అవకాశాలు ఉన్నాయి కాబట్టి రైతులకు అందుబాటులో ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కిసాన్మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజు కలెక్టర్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్పల్లి అంజయ్య యాదవ్, రాష్ట్ర సెక్రెటరీ నరసింహా రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పాల్గొనడం జరిగింది.

## అంగరంగ వైభవంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి రథోత్సవం




రాయికల్ , మార్చి 3 ( ప్రజా పాలన ప్రతినిధి ): రాయికల్ మండలం లోని కొత్తపేట గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది .ఈ కార్యక్రమంలో రాయికల్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు లౌడియా సంధ్యారాణి సురేంద్ర నాయక్ ,కొత్త పేట గ్రామ సర్పంచ్ బత్తిని రాజేశం , వడ్డెర కాలనీ సర్పంచ్ వెంకట నరసయ్య, కొత్త పేట ఉపసర్పంచ్ కాటి పె లి రాజశేఖర్ రెడ్డి, ఆలయ చైర్మన్ దొనకొండ ప్రవీణ్ ,ఆలయ ఈవో విక్రమ్ గౌడ్ ,గ్రామాల వార్డు మెంబర్లు చుట్టుప్రక్కల గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసు ను వెంటనే బదిలీ చేయాలి

**బెల్లంపల్లిలో విద్యార్థుల ఆందోళన**



బెల్లంపల్లి మార్చి 3 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ పై చర్యలు తీసుకొని బదిలీ చేయాలని పాఠశాల విద్యార్థులు గురువారం నాడు రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు.విషయం తెలుసుకున్న జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు విద్యార్థుల వద్దకు వచ్చి విచారించగా పాఠశాలలో త్రాగునీరు, భోజనం , వసతి సౌకర్యాలు, సరిగా లేవని ప్రశ్నిస్తే, ప్రశ్నించిన విద్యార్థులను టి సి లు ఇచ్చి ఇంటికి పంపిస్తానని బెదిరింపులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. అలాగేమెనూ ప్రకారం భోజనం పెట్టకుండా, నాణ్యతలేని అన్నము, ఉడికి ఉడకని కూరలు, పెడుతున్నారని తప్పుడు బిల్లు లు సమర్పించి డబ్బులు పొందుతున్నారని విద్యార్థులు ఫిర్యాదు చేశారు.ప్రిన్సిపల్ శ్రీనివాసుని వెంటనే బదిలీ చేసి నూతన ప్రిన్సిపాల్ ను పంపించాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల ఫిర్యాదులకు స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవడానికి తెలంగాణ గురుకుల ప్రిన్సిపల్ సెక్రెటరీ కి మరియు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు నిరసన కార్యక్రమాన్ని విరమించుకుని తరగతులకు హాజరు అయ్యారు.

## అవును..మ్యాగీలో లెడ్ ఉంది

Vj health info 07

**సుప్రీం కోర్టులో అంగీకరించిన కంపెనీ యాజమాన్యం**



న్యూఢిల్లీ : మీరు మ్యాగీ తింటున్నారా? అయితే ఈ వార్త మీ కోసమే. ఆహార పానీయాల బహుళజాతి సంస్థ నెస్లే ఇండియాకు గురువారం గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తమ అత్యంత ఎఫ్ఎంసిజి ఉత్పత్తి మ్యాగీలో లెడ్ ఉన్నట్టు కంపెనీ సుప్రీంకోర్టులో అంగీకరించింది. కోర్టులో కేసు విచారణ సందర్భంగా కంపెనీ న్యాయవాదులు ఈ నిజాన్ని ఒప్పుకున్నారు. దీంతో కోర్టులో ప్రభుత్వానికి, నెస్లేకి మధ్య జరుగుతున్న న్యాయపోరాటం మరో మలుపు తిరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

కోర్టు మ్యాగీలో లెడ్ మోతాదుపై ఎన్సీడీఆర్సీ దాఖలు చేసిన అప్పీలుపై విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కంపెనీ న్యాయవాదులు మ్యాగీలో లెడ్ ఉన్నట్టు అంగీకరించారు. లెడ్ ఉన్న నూడుల్స్ ఎందుకు తినాలని సుప్రీంకోర్ట్ జడ్జి నెస్లే న్యాయవాదులను ప్రశ్నించారు. ఇంతకు ముందు మ్యాగీలో అనుమతించిన పరిధిలోపే లెడ్ ఉన్నట్టు చెప్పిన కంపెనీ తరపు న్యాయవాదులు ఇప్పుడు మ్యాగీలో లెడ్ ఉన్నట్టు ఒప్పుకోవడం కలకలం రేపుతోంది. ఆరోగ్య భద్రతా ప్రమాణాలను పాటించని కారణంగా గత ఏడాది 550 టన్నుల మ్యాగీని ధ్వంసం చేయడం జరిగింది.

## తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం అంటివి ఏవి?

**"టిడిపి అధ్యక్షులు గుళ్ళపల్లి ఆనంద్"**
**ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని నిరసన**



ఆసిఫాబాద్ జిల్లా మార్చి 03 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి, నిరుద్యోగులను ఆదుకోవాలని ఆదిలాబాద్ పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు గుళ్లపల్లి ఆనంద్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులతో కలిసి గురువారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి, కార్యాలయంలో మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు ఆనంద మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం లేదని, నిరుద్యోగులకు మొండిచేయి చూపిస్తూ మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట నిరుద్యోగి బలవన్మరణానికి బాధపడుతున్నారని, ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పెరుగు ఆత్మారాం, రాష్ట్ర టిఎన్ టియుఎస్ ఉపాధ్యక్షులు ప్రభాకర్, సురేష్ కుమార్, టిఎస్ఎఫ్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పోల్కర్ సాయిరాం, మడావి దౌలత్, జిల్లాలోని టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పైప్ లైన్ లీకేజీని పరిష్కరిస్తాం

**మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్**



వికారాబాద్ బ్యూరో 03 మార్చి ప్రజాపాలన : డ్రైనేజీ పైప్ లైన్ లీకేజీని పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో డ్రైనేజీ పైప్ లైన్ లీకేజీతో మురికి నీరు జామై దుర్గంధపూరిత వాసన వస్తుందని వార్డు కౌన్సిలర్ మసనగారి మంజుల ముత్యంరెడ్డి, వార్డు ప్రజలు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే ఆదేశం మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్ 3వ వార్డులోని డ్రైనేజీ పైప్ లైన్ లీకేజీ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ చాలా రోజులుగా మురుగునీరు రోడ్డుపై నిలవడంతో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లీకేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించామని వివరించారు. మున్సిపల్ పరిధిలో డ్రైనేజ్ ఇతర ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ ముత్యంరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు షకీల్, కమిషనర్ శరత్ చంద్ర, డిఈ రామ్ కిషన్, ఏఈ రాజ్ కుమార్, స్థానికులు పాల్గొన్నారు.



## "మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
## ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

**"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"**
**ప్రశ్న మాది - లక్ష మీది**

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 1. జి రవి, మౌలాలి, హైదరాబాద్ | Rs 1,000/- |
| 2. గోగులముడి మరియన్న, హైదరాబాద్ | Rs 1,000/- |
| 3. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, | Rs 1,000/- |
| 4. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, | Rs 1,000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్ను సంప్రదించగలరు
Cell No. 9110795033

మా అకౌంట్ వివరాలు :

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

**సంపాదకీయం**

**శుక్రవారం 04, మార్చి 2022**


## కేసీఆర్ ఆలోచనలో 'బంగారు భారత్'

రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి కేంద్రంలో భారతీయ జనతా పార్టీకి ప్రత్యామ్నాయం చూపిస్తానని ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నారు. జాతీయ రాజకీయాలతోపాటు దేశ పాలనలో కూడా గుణాత్మక మార్పును సూచిస్తూ తనదైన శైలిలో ముందుకు పోతున్నారు. భావసారూప్యం గల పలు రాష్ట్రాల నాయకులను కలుసుకుని తన భావాలను వారితో పంచుకుంటున్నారు. త్వరలోనే ఆయన ప్రయత్నాలు ఒక రూపుదిద్దుకుంటాయనడంలో సందేహం లేదు. ఈ పాటికే కేసీఆర్‌కు సంఘీభావం తెలిపిన నాయకుల స్పందన చూస్తుంటే ఇది స్పష్టంగా తెలుస్తోంది. మహోన్నతమైన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నుంచి, తెలంగాణ రాష్ట్ర సాధన వరకు, ఆ తదుపరి సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు దాకా, గత ఎనిమిదేళ్లలో కేసీఆర్ సాధించిన అద్భుత విజయాలను పరిశీలిస్తే, భవిష్యత్‌లో ఏం జరగబోతుందో యావద్దేశ ప్రజలకు స్పష్టంగా అర్థమవుతుంది. కేంద్రంలోని బీజేపీకి ప్రత్యామ్నాయంపై ఆలోచన చేయడానికి, ప్రత్యామ్నాయాన్ని ప్రతిపాదించడానికి ఇప్పుడే సరైన పరిస్థితులున్నాయి. ఆ మాటకొస్తే ఒక్క భారతీయ జనతా పార్టీనే కాకుండా, దశాబ్దాలపాటు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ కూడా అధికారానికి దూరంగా ఉండే విధంగా ప్రత్యామ్నాయం వుండబోతోంది అనడంలో అతిశయోక్తి లేదు! ఈ నేపథ్యంలో దేశంలో గత 75 ఏండ్ల దేశ రాజకీయ పరిణామాలను చక్కదిద్దాల్సిన ఆవశ్యకతను ముఖ్యమంత్రి కేసీఆర్ వివిధ వేదికల మీద పదే పదే స్పష్టం చేస్తున్నారు. అవసరమైతే ఏర్పడబోయే జాతీయస్థాయి ప్రత్యామ్నాయ కూటమికి తానే నాయకత్వం వహిస్తానని కూడా కేసీఆర్ సూచనప్రాయంగా చెప్పారు. దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పు రావాలని ఆయన పిలుపునిచ్చారు. దాదాపు 14 ఏళ్లుగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని, గత ఎనిమిదేళ్లుగా ముఖ్యమంత్రిగా ఆయన పరిపాలననూ నిశితంగా గమనించినవారికి, ఆయన తలపెట్టిన పని ఏమంత కష్టం కాదనిపిస్తుంది. ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించి, ప్రజలను మతాలవారీగా కులాలవారీగా విభజించి, రాజకీయ ప్రత్యర్థులను వేధిస్తూ, నేరపూరిత రాజకీయాలు చేసే పార్టీలు గత 75ఏళ్ళుగా పాలించిన ఈ దేశాన్ని ఉద్ధరించేందుకు ఏం చేయాలో కేసీఆర్ అరమరికలు లేకుండా స్పష్టంగా చెప్పారు. ఇంతకాలం పాలకులు అవినీతికి పాల్పడ్డారని, పేదలు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీల పట్ల పూర్తి నిర్లక్ష్యం చూపారని, వారికి ప్రజాస్వామ్య నైతికత, విలువలపై అవగాహన కొరవడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన అధీనంలోని ప్రతి సంస్థ స్వయంప్రతిపత్తిని, రాష్ట్రాల అధికారాలను, సహకార సమాఖ్య ప్రాథమిక స్వరూపాన్ని నిర్వీర్యం చేస్తున్నదన్న సీఎం కేసీఆర్ ధర్మాగ్రహాన్ని సరిగ్గా అర్థం చేసుకోవాలి. జాతీయ స్థాయిలో అధికార పీఠాన్ని కేసీఆర్ సూచించిన ప్రత్యామ్నాయం అధిష్ఠించే అవకాశం వస్తే అది చేసే మొట్ట మొదటి ముఖ్యమైన పని ఏమిటంటే, ఈ దేశ కాలపరీక్షగా నిలిచిన పాత గంగా-జమున తెహజీబ్ సంస్కృతిని బలోపేతం చేయడమే. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడగానే సీఎం కేసీఆర్ రాష్ట్రంలో గతంలో నెలకొన్న మతపరమైన విభేదాలను సమసిపోయేలా చేసి, సెక్యులరిజాన్ని బలపరుస్తూ, గంగా జమునా తెహజీబ్ సంస్కృతిని నెలకొల్పారు. అదేవిధంగా దేశస్థాయిలో కేసీఆర్ కు అవకాశం లభిస్తే మత సామరస్యం పాటిస్తూ, కుల మత వర్గాల ఆధారంగా ప్రజలపై దాడులు జరగకుండా చూస్తారు. ప్రజల భావప్రకటనా స్వేచ్ఛను, తమకిష్టమైన ఏ మతాన్నైనా ఆచరించే స్వేచ్ఛను తిరిగి తీసుకువస్తారు. 'బంగారు భారత్' గురించి కేసీఆర్ మాట్లాడినప్పుడు అసలు అర్థం ఏమిటో తెలుసుకోవాలనే కుతూహలం కొందరికి ఉండవచ్చు. తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా ఆయన సాధించిన అద్భుతమైన విజయాలను చూస్తే ఆయన దార్శనికత గురించి తెలియని వారికి స్పష్టత వస్తుంది. కేసీఆర్ సూచించే ప్రత్యామ్నాయ ప్రభుత్వ పాలనలో తెలంగాణలో లాగానే విద్యుత్, నీటిపారుదల, వ్యవసాయ రంగాలకు ప్రథమ ప్రాధాన్యత ఉంటుంది. విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చి 2లక్షల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసి దేశంలోని ప్రతి మూలకు సరఫరా చేస్తారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా 24గంటల నిరంతరాయ, నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుంది. దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్న 65,000 టీఎంసీల నీటిని పూర్తిగా వినియోగించుకునేందుకు భారీ, మధ్యతరహా, చిన్న నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రారంభిస్తారు. దేశంలోని వ్యవసాయ భూములకు సాగునీటి సౌకర్యం కల్పించడానికి నదులను అనుసంధానం చేస్తారు. వ్యవసాయ రంగానికి 24గంటల సాగునీరు, ఉచిత విద్యుత్ ఇవ్వడంతోపాటు రైతుల సమస్యలన్నీ పరిష్కరిస్తారు. దేశవ్యాప్తంగా రైతు బంధు, రైతు బీమా కార్యక్రమాలను అమలు పరుస్తారు. రైతు వేదికలు నిర్మిస్తారు. కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా రూపుదిద్దుకోనున్న ప్రత్యామ్నాయం దేశవ్యాప్తంగా వ్యవసాయరంగానికి అత్యంతప్రాధాన్యతనిస్తుంది. సముద్రంలో వృథాగా కలుస్తున్న నీటిని సద్వినియోగంలోకి తెచ్చి బీడు భూములను సద్వినియోగ పరిచి సస్యశ్యామలం చేస్తారు. రైతుల నేలల్లో భూసార పరీక్షలు చేయించి, వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలతో జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ ఉన్న పంటలనే పండించేలా చూస్తారు. రైతుల ఆదాయాన్ని బాగా పెంచుతారు. దళితుల కోసం కేసీఆర్ తెలంగాణలో ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసి ప్రతి దళిత కుటుంబం ఆర్థికంగా స్వావలంబన పొందేలా చూస్తారు. గిరిజనులు, బీసీలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు కూడా లబ్ధి చేకూరేలా పథకాలను ప్రవేశపెట్టి అమలుపరుస్తారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి కార్యక్రమాలను జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తారు. ముఖ్యంగా బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీల కోసం రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రారంభించి అందులో 50శాతం బాలికల కోసం కేటాయిస్తారు. విదేశీ విద్యార్థులు కూడా భారత్‌కు ఇష్టంగా వచ్చేలా అవకాశాలు కల్పించి, మన విద్యార్థులు ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే బదులు దేశంలోనే అవకాశాలు కలిగిస్తారు.

లోపభూయిష్టమైన జీఎస్‌టీ అమలు, రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను హస్తగతం చేసుకోవడం, రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలోని విషయాలపై నియంత్రణ సాధించే ప్రయత్నం వంటి మోదీ ప్రభుత్వం తీసుకున్న కొన్ని నిర్ణయాలను వెనక్కి తీసుకునేందుకు కూడా కేసీఆర్ ప్రత్యామ్నాయం ఆలోచన చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసిమెలిసి పనిచేయాల్సిన నిజమైన సమాఖ్య స్ఫూర్తికి మార్గం సుగమం అవుతుంది. వలస రాజ్యాల కాలం నుంచి వాడుకలో ఉన్న అన్ని క్రూరమైన చట్టాలను రద్దు చేస్తారు. ఆర్థిక రంగంలో మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన సంస్కరణలను కేసీఆర్ సూచించిన ప్రత్యామ్నాయం పునరుద్ధరిస్తుంది. ఈ సంస్కరణలు ఆచరణాత్మకమైనవి, ప్రజలకు అనుకూలమైనవిగా ఉంటాయి. ప్రభుత్వంతోపాటు పన్ను చెల్లింపుదారులకు అనుకూల విధానం, సంస్కరణలు పెద్దఎత్తున పెట్టుబడులను తెస్తాయి. దీంతో భారతదేశం ప్రపంచంలో అత్యంత అనుకూలమైన పెట్టుబడి గమ్యస్థానంగా మారుతుంది. మరో మాటలో చెప్పాలంటే, కేసీఆర్ చెప్పిన "బంగారు భారత్" అంటే శాంతియుత, సంతోషకరమైన, సౌకర్యవంతమైన, అభివృద్ధి-సంక్షేమం ప్రతిబింబించే దేశం అని అర్థం. పారిశ్రామిక పెట్టుబడిదారులకు, విద్యార్థులకు, యాత్రికులకు, సత్యాన్వేషకులకు, ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధిని అనుసరించే వారందరికీ అత్యంత అనుకూలమైన గమ్యస్థానంగా భారత దేశం మారాలి. అదే కేసీఆర్ కాంక్షించే బంగారు భారత్.

# పట్టుదలతోనే రాష్ట్రానికి జలసిరులు!



కృష్ణాజలాలపై ప్రస్తుతం ట్రిబ్యునల్-2 ముందు జరుగుతున్న వాదనలలో ట్రిబ్యునల్-1 వివిధ ప్రాజెక్టులకు చేసిన నికరజలాల కేటాయింపులలో మార్పులు, అలాగే ట్రిబ్యునల్-2 2013లో అప్పటి మూడు రాష్ట్రాలకు 65 శాతం, 50 శాతం లభ్యత వరకు ఉన్న మిగులు జలాల కేటాయింపులలో కూడా మార్పులు సాధ్యం కాకపోవచ్చని కొంతమంది నిపుణుల అభిప్రాయం. అందుకని బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన కారీవోవర్ నిల్వ (ఈ కేటాయింపు తదుపరి సమీక్ష వరకు మాత్రమే అని నిబంధన ఉంది), అలాగే నీటి ఆవిరి నష్టాల పరిమాణాలని మార్పు చేయాలని ప్రతిపాదనలు వినవస్తాయి. నీటి ఆవిరి నష్టాలలో అప్పటి కేటాయింపులకన్న తక్కువ నమోదవుతున్నాయి. తెలంగాణ ఈ రెండు కేటాయింపులపై ప్రస్తుత ట్రిబ్యునల్‌లో మార్పు కోసం వాదిస్తోంది. తెలంగాణాను మినహాయిస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఆ వాదనలు అభిలషణీయం కావు. ఎందుకో పరిశీలిద్దాం. బచావత్ ట్రిబ్యునల్ చేసిన రెండు కేటాయింపులపై కర్ణాటక మహారాష్ట్రలు తుది నివేదిక తర్వాత కూడా సంశయం వెలిబుచ్చి, రెండవ ట్రిబ్యునల్‌లో వాటిని సవరించమని కోరాయి. వాటిలో ఒకటి: 150 టీఎంసీల కారీవోవర్ నిలువ కాగా, రెండవది: శ్రీశైలం రిజర్వాయర్ నీటి ఆవిరి నష్టంగా 33 టీఎంసీలను కేటాయించడం. కారీవోవర్ నిలువ కేటాయింపు కోసం నాగార్జున సాగర్, శ్రీశైలం రిజర్వాయర్లను కలిపి ఉమ్మడిగా పరిగణించారు. ఈ పరిమాణం నీటి నిలువ పంట సమయం ఆఖరులో ఉంచవలసిందిగా పరిగణిస్తారు. ఈ నిలువ వేసవి నెలల తాగు నీటి అవసరాలకి, తదుపరి మొదటి పంట మొదటి కొద్ది రోజుల వినియోగానికి కలిపి ఉపయోగించాలి. తుది నివేదిక ప్రకటించేలోపు ట్రిబ్యునల్ ఆ రెండు రాష్ట్రాల అభ్యంతరాలను నమోదు చేసింది. అయినప్పటికీ ఎందుకు ఆ కేటాయింపులు ఆంధ్రప్రదేశ్‌కి అవసరమో విపులంగానే వివరించింది. కారీవోవర్ స్టోరేజ్ కోసం నాగార్జునసాగర్ డాంకి క్రెస్ట్ గేట్లు అమర్చటానికి కూడా అనుమతి లభించింది. ఈ కారీవోవర్ నిలువ వరుస గడ్డ సంవత్సరాల్లో దిగువనున్న ఆంధ్రప్రదేశ్‌కి కొంతైనా ఊరటను కలిగిస్తుందని ట్రిబ్యునల్ భావించింది. తదుపరి సమీక్ష వరకు ఈ కారీవోవర్ నిలువ వీలు అనుమతించింది. అలాగే శ్రీశైలం డాం నిర్మాణమే వలదని వాదించినా అది విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు అనీ, అందులో స్వతహా (కంసంప్టివ్) నీటి వాడకం లేదనీ, అంతేగాక కారీవోవర్ నిలువకి కలిసివస్తుందనీ ఆ రిజర్వాయరులో 33 టీఎంసీల నీటి ఆవిరి నష్టంగా ప్రత్యేకించింది. ఈ కారీవోవర్ నిలువ 75శాతం విశ్వసనీయత లభ్యతగా కాక మిగులు జలాలపరంగా కేటాయించింది. అప్పటి పరిస్థితుల దృష్ట్యా ఈ కేటాయింపు 65శాతంతో లభ్యం కావచ్చని ఒక అంచనా. 75 శాతం విశ్వసనీయత గల నీటిని కారీవోవరుకు కేటాయిస్తే రాష్ట్రాల వాటాల మధ్య సమతుల్యత లోపించి వ్యత్యాసం ఎక్కువవుతుందని భావించి ఇలా చేసి ఉండవచ్చు. రెండవ ట్రిబ్యునల్‌కి వచ్చేసరికి ఆ ట్రిబ్యునల్ మూలసూత్రంగా మొదటి ట్రిబ్యునల్ 75 శాతం విశ్వసనీయత కేటాయింపులను భంగపరచలేదు. కానీ ఏవి కారణాలుగా ఆంధ్రప్రదేశ్‌కి కారీవోవర్ నిలువ అవసరమని మొదటి ట్రిబ్యునల్ భావించిందో ఆ కారణాలు న్యాయమైనవే అని తీర్మానించి మరలా కేటాయింపు 65శాతం లభ్యతలో కొంత (30టీఎంసీలు) మిగులు జలాలలో మిగతాది (120టీఎంసీలు) కేటాయింపులు ప్రతిపాదించింది. ఇప్పుడు తెలంగాణ ప్రస్తుత ట్రిబ్యునల్ ముందు, మారిన పరిస్థితుల ప్రకారం కారీవోవర్ నిలువ పరిమాణాన్ని సవరించి బేసిన్ లోపలి తెలంగాణ ప్రాజెక్టులకి కేటాయించమని కోరింది. ఆంధ్రప్రదేశ్ దీనికి జవాబుగా ఎటువంటి మార్పు అంగీకారయోగ్యం కాదనీ, ఇది ప్రస్తుత విచారణ పరిధిలోకి రాదనీ వాదిస్తోంది. ఈ కేటాయింపు అప్పటి మూడు రాష్ట్రాల వాదనల పరంగా దిగువనున్న ఆంధ్రప్రదేశ్ మిగతా ఇద్దరి కంటే అననుకూల పరిస్థితులలో ఉన్నదనీ తక్కువ ప్రవాహాల సంవత్సరాల్లో వరుసగా నష్టపోకుండా ఈ నిలువ కొంతవరకు నివారించగలదని అభిప్రాయపడి పైరాష్ట్రాల అభ్యంతరాలను తోసిపుచ్చింది. ఇప్పుడు వారి ప్రమేయం లేకుండా ఈ కేటాయింపుని ఇరు రాష్ట్రాల వివాదంలో పరిష్కరించలేదు. అంతేగాక ఆంధ్రప్రదేశ్ వాదన ప్రకారం ప్రస్తుతం రాష్ట్రం అప్పటి కంటే ఇప్పుడు ఇంకా తక్కువ స్థాయిలో ఉన్నది. ఇప్పుడు పైన రెండు బదులు మూడు అయినాయి, పైగా తెలంగాణా నిర్లక్ష్యంగా నీటిని ఇష్టమొచ్చిన రీతిలో వాడుకుంటోంది. పోలవరం ద్వారా గోదావరి జలాల మళ్ళింపు, పులిచింతల నీటి నిలువ పంట కాలంలో మాత్రమే ఆదుకోవచ్చు. వేసవిలో తాగునీటి కోసం, గోదావరి తొలి వరద రాక ఆలస్యమైనా కృష్ణా డెల్టా ప్రథమ అవసరాలకు ఆంధ్రప్రదేశ్ పై చూపులు చూడవలసిందే. ఏ ప్రాతిపదికన ఈ కేటాయింపు జరిగిందో ఆ ప్రాతిపదిక ఇంకా ప్రబలంగానే ఉంది. పాత ఆంధ్రప్రదేశ్ రెండుగా విభజన చేయబడి రెండు రాష్ట్రాలగా అవతరించటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్లు ఉమ్మడి వనరులయ్యాయి. నీటి నిర్వహణ ఒక బోర్డు పరిధిలోకి వెళ్ళింది. ఏ ఒక్క రాష్ట్రానికీ విడిగా ఈ నిలువ మీద యాజమాన్య హక్కులు లేవు. నిలువ ఉపయోగం సంయుక్తంగా మాత్రమే. విడిగా తెలంగాణా ప్రాజెక్టులకి కేటాయించటం అన్యాయమవుతుంది. పైగా ఈ నిలువ రిజర్వాయర్ల నిర్వహణకు సంబంధించినది. రిజర్వాయర్ల నిర్వహణ బోర్డు పరిధిలోనిది. కనుక ఈ నిలువని బోర్డు పరిధిలో ఉంచాలి. ఏ రాష్ట్రానికి విడిగా చెందరాదు. రెండవ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం 65శాతంలో 30టీఎంసీలు లభిస్తాయో లేదో అనుమానం. మిగతా 120టీఎంసీలు ఇంకా అపనమ్మకం కలిగినవి. వరుస గడ్డ సంవత్సరాల్లో కనీస జలాలు ముఖ్యంగా నాగార్జునసాగర్ ఆయకట్టుకు అందాలంటే కారీవోవర్ నిలువ పరిమాణంలో మార్పు లేకుండా బోర్డు ఆధీనంలో ఉంచాలి. నిలువ ఏ విధంగా చేయాలి ఏ రాష్ట్రానికి ఎంతమేర ఉపయోగపడాలి అనేది బోర్డు విచక్షణకి వదిలివేయాలి. బోర్డులో ఇరు రాష్ట్రాల ప్రతినిధులుంటారు. వారి అభిప్రాయాలు స్వీకరించడం జరుగుతుంది. కనుక ఒకరికి తీవ్ర నష్టం కలిగే అవకాశాలు తక్కువ. కాలక్రమేణా కష్టనష్టాలను బోర్డు బేరీజు వేసుకుంటూ నిర్వహణని మెరుగుపరచవచ్చు, సంస్కరించవచ్చు. రెండవ అంశం నీటి ఆవిరి నష్టం. తెలంగాణ ప్రస్తుత ట్రైబ్యునల్ ముందు శ్రీశైలంలో ఆవిరి నష్టానికి కేటాయించిన 33టీఎంసీలు అవసరం లేదనీ 22టీఎంసీలు చాలని 11టీఎంసీలు తమకు కేటాయించాలని అడుగుతోంది. అలాగే పులిచింతల రిజర్వాయర్లో ఆవిరి నష్టానికి పునఃపంపిణీ చేసిన 9టీఎంసీలు ఎక్కువనీ 4టీఎంసీలు తగినవనీ, మిగిలిన 5టీఎంసీలను తెలంగాణ ప్రాజెక్టులకు కేటాయించమని కోరుతోంది. నీటి ఆవిరి నష్టాన్ని అంతర్జాతీయంగా ధ్రువీకరించిన ప్రమాణాలకనుగుణంగా నిర్ధారించారు. ఆ నష్టం ప్రతి ఏటా ఒకే విధంగా ఉండదు. వాతావరణ ఉష్ణోగ్రతల మూలాన నీటి వేడి, గాలి వేగం, గాలిలో తేమ రిజర్వాయర్లో ఎప్పటికప్పుడుండే నీటి నిలువ, తద్వారా బాక్ వాటర్ల విస్తారం లాంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఏవో కొన్నేళ్ల గణాంకాల ఆధారంగా ఈ పరిమాణాన్ని మార్చటం తగదు. నిర్ధారించిన పరిమాణాలు అనుల్లంఘనీయమైనవి. ఈ కేటాయింపుల మార్పు (ముఖ్యంగా శ్రీశైలం పరంగా) కారీవోవర్ నిలువ పోలికలో లాగ నీటి ఆవిరి నష్టాల పరిమాణాన్ని మిగతా రాష్ట్రాల ప్రమేయం లేకుండా మార్చడం చట్టవిరుద్ధమవుతుంది. ఈ విషయం తెలంగాణకి తెలిసి కూడా అభ్యర్థనలు చేస్తోంది. ఈ కేటాయింపు కూడా ఉమ్మడి ప్రయోజనం కనుక కారీవోవర్ నిలువ లాగ బోర్డు నియంత్రణకి విడిచిపెట్టాలి. అప్పుడప్పుడు రాయలసీమ ప్రాజెక్టులపై శ్రద్ధ ఇంకా పెరగాలనీ కృష్ణా నికర జలాల పునఃపంపిణీ ప్రక్రియ మరొకసారి చేయాలన్న వాదనలు వినవస్తాయి. పునఃపంపిణీకి అవకాశాలు లేవనే చెప్పాలి. గోదావరి జలాల మళ్ళింపు మూలాన మిగలగల 45టీఎంసీలలో తెలంగాణ వాటా అడుగుతోంది. ఈ అభ్యర్థనను ప్రస్తుత ట్రిబ్యునల్ ముందు ఆ రాష్ట్రం ఉంచినా ఆంధ్రప్రదేశ్ ఈ ట్రిబ్యునల్ పరిధిలోకి రాదని వాదిస్తోంది. ఒక రకంగా ఆ 45టీఎంసీలు తగ్గుతాయా లేదా అనేది ఒక అనిశ్చితి. ఏదయినా ట్రిబ్యునల్ తీర్పు తర్వాత ఆ నీటిని ఎట్లా కేటాయింపులు చేయాలని సమీక్ష చేయవచ్చు. రాయలసీమలో ముఖ్యమైన కేటాయింపులు కేసీ కెనాల్‌కి తుంగభద్ర ఎగువ దిగువ కాలువలకి తుంగభద్ర జలాలు, తర్వాత కృష్ణా మిగులు జలాల ఆధారంగా చేపట్టిన హంద్రీనీవా, జి.ఎన్.ఎస్.ఎస్, తెలుగు గంగ ఉన్నాయి. ఈ ప్రాజెక్టులకే నీటి లభ్యత ప్రస్తుతానికి సంశయ స్థితిలో ఉంది. అయినా ఈ ప్రాజెక్టులకు అనుసంధానంగా అనేక ఎత్తిపోతల పథకాలను రచించారు. రాయలసీమకున్న తుంగభద్ర జలాలపై కూడా తెలంగాణ గురి పెట్టింది. కేసీ కెనాల్‌కి శ్రీశైలం రిజర్వాయర్నుంచి 10టీఎంసీలు ఇవ్వాలన్న జీవో చట్టవిరుద్ధమని వాదిస్తోంది. ఎస్.ఆర్.బి.సికి మళ్ళించిన తిరుగు జలాలను బేసిన్ బయట వాడకం కుదరదని వాదిస్తోంది. వీటన్నిటినీ అధిగమించాలంటే గోదావరి జలాలను పెద్ద ఎత్తున మళ్ళించి ప్రత్యామ్నాయలని ఏర్పరచాలి. ముఖ్యంగా బల్లేపల్లి రిజర్వాయర్ నిర్మాణం, దానినుంచి బనకచెర్ల రెగ్యులేటర్ వరకు కాలువలు సొరంగాలు, పంపింగ్ వ్యవస్థలు రూపొందించి అతివేగంగా నిర్మించడం అవసరం. తెలంగాణ లక్ష కోట్ల రూపాయల వ్యయంతో కాళేశ్వరం లిఫ్ట్ స్కీముని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తోంది. గత రెండేళ్లగా పాక్షిక ప్రయోజనాలను అనుభవిస్తోంది. అటువంటి నిబద్ధత, పట్టుదల, ఉత్సాహం ఆంధ్రలో కూడా అవసరం. దురదృష్టవశాత్తు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఇబ్బడిముబ్బడిగా ఉన్నాయి. జరుగుతున్న ప్రాజెక్టులకు కూడా పైసలు కరువయ్యాయి. ఈ స్థితి నుంచి బయటపడితేనే ఏ ప్రాజెక్టులయినా అవి రాయలసీమవైనా, లేక కోస్తావైనా ముందుకు వెళతాయి. జలాల కేటాయింపులు ఇటూ అటూ బదిలీలు మార్పులు వలన ఒరిగేదేమీ ఉండదు.

# గొలుసుకట్టు కవితలో..

చూస్తూ చూస్తూ
ఈ యుద్ధాన్ని నేను స్వాగతించలేను
రెండు దేశాల సరిహద్దుల తెర మీద
ఒకరిది అస్తిత్వ ఘోషైతే
ఒకరిది వదులుకోలేని తనం
సామ్రాజ్యవాదం చేతిలో
రిమోట్ కంట్రోల్
ఈ కుటిల బీభత్స దృశ్యాన్ని
ఆస్వాదించలేను

చరిత్రను స్పృశించినపుడల్లా
రాలిపడిన నెమలీకల కన్నా
జారిపడిన నెత్తుటి మరకలే ఎక్కువ
చూస్తూ చూస్తూ
ఈ యుద్ధాన్ని నేను కీర్తించలేను
ఊరేగుతున్న శవాల మధ్య
చేతులు తెగి కాళ్ళు నుజ్జు నుజ్జయి
అక్రందించే రక్తపు ముద్దలా
నన్ను నేను ఊహించుకోలేను

ప్రపంచమిప్పుడో
గొలుసు కట్టు కవిత కదా!
ఎక్కడ ఏ రెండు వాక్యాలు ఘర్షణ పడ్డా
అది మొత్తానికి మొత్తంగా
కవిత్వాన్నే దెబ్బతీస్తుంది

చూస్తూండు ఇప్పుడీ యుద్ధం
రేపు కొత్త ఎమ్మార్పీయై
ప్రతి మెడకూ చుట్టుకుంటుంది
ఎక్కడో రెక్కలు విప్పుకున్న యుద్ధం
ప్రపంచం ముంగిట చమురు మంటై
అంటుకుంటుంది
అనాథలైన పసితనాలు
ప్రపంచ ముఖద్వారం ముందు
గుప్పెడు ప్రేమ కోసం
జోలె పట్టుకుని నిలబడతాయి

లేత కళ్ళ నిండా సుడులు తిరిగే ప్రశ్నలు
మనందర్నీ ఉరి కంబానికి వేలాడదీస్తాయి
సగం సగం శిథిలమైన అవయవాలతో
ఇళ్లన్నీ
నిన్నటి పాటల్ని తలుచుకుంటూ
వెక్కుతుంటాయి

తుపాకులు ఒకళ్ళనొకరు
కౌగిలించుకుని
వ్యూహాలు కరచాలనాలు చేసుకునే వేళకు
శకలాలు శకలాలుగా
నిన్నటి ఆశలూ కలలూ

ఇక యుద్ధానంతర నిశ్శబ్దం..



అది యుద్ధం కన్నా భయంకరం
ఇప్పుడిప్పుడే
కోలుకుంటున్న దేహం మీద
ఈ యుద్ధగాయాన్ని మోస్తూ నడవలేను!

**- సాంబమూర్తి లండ**

## స్వయంగా ఇంటికి వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన( బంటీ) ప్రశాంత్ కుమార్ రెడ్డి





ఇబ్రహీంపట్నం మార్చి తేది 3 ప్రజా పాలన ప్రతినిధి : మంచాల మండలోని పలు గ్రామాలకు చెందిన 11మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో మంజూరైన 7,78,500 రూపాయల విలువ చేసే ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అందజేసిన తెరాస రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మంచాల ఎంపీపీ నర్మదా లచ్చిరాం, మండల పార్టీ అధ్యక్షుడు చీరాల రమేష్, బద్రీనాథ్ గుప్తా, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## టీఎస్ఐపాస్ యూనిట్లకు కమిటీ ఆమోదం

**జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్**



వికారాబాద్ బ్యూరో 03 మార్చి ప్రజాపాలన : టీఎస్ ఐపాస్ ( తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు – ప్రాజెక్ట్ ల మంజూరు ప్రక్రియ ) క్రింద దరఖాస్తు చేసుకున్న 38 యూనిట్లకు కమిటీ ఆమోదించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని తన చాంబర్ లో జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించెందుకు గాను దరఖాస్తు చేసుకున్న 14 ఎస్సి, 24 ఎస్టి లతో మొత్తం 38 మంది లబ్ధిదారులకు యూనిట్లు మంజూరు చేసినట్లు అయన తెలియజేసినారు. మహిళా లబ్ధిదారులకు 45 శాంతం, పురుషులకు 35 శాంతం సబ్సిడీ కల్పిస్తూ యూనిట్ లను మంజూరు చేసినట్లు వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఇందులో 10 ట్రాక్టర్లు, 01 మోటార్ క్యాబ్, 03 గూడ్స్ వెహికల్స్ ఎస్సి లకు కాగా, ఎస్టీ లకు 23 మోటార్ కాబ్స్, 01 పావలా వడ్డీ యూనిట్లను సమావేశంలో కమిటీ ఏమోదించినట్లు తెలిపారు. ఈ యూనిట్ల ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని అదనపు కలెక్టర్ మోతిలాల్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వినయ్ కుమార్, వెహికిల్ ఇన్స్పెక్టర్ జోసెఫ్ , ఎస్సీ కార్పొరేషన్ ఇ.డి బాబూమోజెస్, ఎల్ డి ఎం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ పురపాలక సంఘ కార్యాలయంలో సమీక్ష సమావేశం



రాయికల్, మార్చి 3( ప్రజా పాలన ప్రతినిధి): రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో పట్టణ వార్డు ఇంచార్జి అధికారులతో, కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం మున్సిపల్ కమిషనర్ గంగుల సంతోష్ కుమార్ నిర్వహించారు .ఈ సమావేశంలో స్వచ్ఛ సర్వేక్షన్ యాప్ ద్వారా ప్రజల ఫీడ్ బ్యాక్ మొబైల్లో లో నమోదు చేయడం వార్డులలో పారిశుద్ధ్య పనులు, విద్యుత్ దీపాలు వార్డు లో జరిగే అనుమతులు లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాల వివరాలు ప్రతి మంగళవారం, శుక్రవారం సమర్పించడం ,ప్లాస్టిక్ కవర్లు వాడకుండా ప్రజలలో అవగాహన కల్పించడం, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడంపై పట్టణ వాసులకు అవగాహన కల్పించడం, జనన, మరణాల ధ్రువీకరణ నమోదు తదితర అంశాలపై సమీక్ష జరిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటి ,కార్యాలయ సిబ్బంది గంగ నరసయ్య, సుదర్శన్, మెప్మా. శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు

## కోవిడ్ విపత్కర సమయంలో ఆశా వర్కర్ల సేవలు మరువలేనివి

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 03 మార్చి ప్రజాపాలన : కోవిడ్ విపత్కర సమయంలో ఆశా వర్కర్ల సేవలు మరువలేనివని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మర్పల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో ఆశా వర్కర్లకు స్మార్ట్ ఫోన్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇంటింటికి ఫీవర్ సర్వే చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ప్రాణాలను ఫణంగా పెట్టి ఆశా వర్కర్లు చేసిన సేవ ఎంతో గొప్పదన్నారు. కోవిడ్ అత్యవసర సమయంలో వారు కష్టపడ్డ కష్టాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశా కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్ లు అందిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు ముఖ్యమంత్రి కేసీఆర్ 3 వేల నుండి 9 వేల వరకు జీతాలు పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బట్టు లలిత, ఎంపీపీ మోహనరెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు దేవరదేశి అశోక్, రైతు సంఘం అధ్యక్షులు నాయబ్ గౌడ్, శ్రీనివాస్, పాండు, శివకుమార్, శంకర్, లక్షమయ్య, మల్లన్న మల్లేశం సర్పంచ్లు, ఎంపీటీసీలు, నాయకులు, రామేశ్వర్ అశోక్, యాదయ్య, అంజయ్య గౌడ్, సురేష్, షఫీ, అశోక్, గౌస్, గఫ్ఫార్ అధికారులు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు. 44 మందికి స్మార్ట్ ఫోన్ లు ఇవ్వడం జరిగింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముందుగా గుర్తిస్తే క్షయ నివారణ సాధ్యమే



మధిర మార్చి3 ప్రజా పాలన ప్రతినిధి :అత్కూరులో ఇంటింటా క్షయ వ్యాధిపై సర్వే నిర్వహించినా వైద్యసిబ్బంది. 2025 క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్యంగా సబ్ నేషనల్ %ుదీ% ప్రివలెన్స్ సర్వే ఆత్కూరు గ్రామం నందు ఇంటింటి సర్వే నిర్వహించి క్షయ వ్యాధి అనుమానితులను గుర్తించడం జరుగుతుంది. క్షయ వ్యాధి లక్షణాలు అయినటువంటి వారానికి మించిన దగ్గు, సాయంత్రం పూట జ్వరం రావడం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, కోవిడ్ వచ్చి తగ్గిన వారికి లక్షణాలు ఉన్నట్లయితే వారి నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మాటూరు పేట డాక్టర్ వెంకటేష్ , %బూ% సందీప్, %బూబా% శివ , భాస్కర్ రావు, లక్ష్మీనారాయణ, వెంకయ్య, మోహన్ రావు, %ఖుఅఎ% సరస్వతి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయిలో విద్యాభ్యాసం

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 03 మార్చి ప్రజాపాలన : ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయిలో విద్యాభ్యాసం అందిస్తున్న ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లిమన ఊరు మన బడిలి కార్యక్రమంలో భాగంగా మర్పల్లి మండలం ఘణపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మరియు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు, రుచికరమైన భోజనం పెట్టాలని సిబ్బందికి సూచించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో జరుగుతున్న తరగతి గదుల కొలతలను పరిశీలించారు. పాఠశాలల్లో జరుగుతున్న పనులలో నాణ్యతను పాటించాలని సుందరంగా పాఠశాలలను తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



జన్నారం రూరల్, మార్చి 03, ప్రజాపాలన: మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన సిరికొండ రమణాచారి కుటుంబ సభ్యులకు విశ్వబ్రాహ్మణ, ఐక్య సంఘం నాయకులు గురువారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జన్నారం మండల కేంద్రంలో రమణాచారి కుటుంబ సభ్యులను ఆ సంఘం నాయకులు పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ. 93 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాముల గంగాధర్, నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్లూరులో ఆశవర్కర్స్ కు స్మార్ట్ ఫోన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే

**పట్లూరు సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్**



వికారాబాద్ బ్యూరో 03 మార్చి ప్రజాపాలన : ఆశవర్కర్లకు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ స్మార్ట్ ఫోన్లు అందజేశారని పట్లూరు గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆశ వర్కర్లు చేసే పని వివరాలను ఎప్పటికప్పుడు స్మార్ట్ ఫోన్ లో చేస్తారని పేర్కొన్నారు. అధికారులకు సమాచారిన్ని ఇచ్చిపుచ్చుకునేందుకు స్మార్ట్ ఫోన్దోహదపడుతుందన్నారు.

## రైతుల పాదయాత్ర కు సంగిభావం తెలిపిన కాంగ్రెస్ నేత జువ్వాడి కృష్ణ రావు




కోరుట్ల, మార్చ్ 03 (ప్రజాపాలన ప్రతినిధి):మల్లాపూర్ మండలం ముత్యంపెట్ షుగర్ ఫ్యాక్టరీ నుండి మొదలయిన రైతుల పాదయాత్ర కు మెటుపల్లి పట్టణం మార్కెట్ యార్డ్ ముందు రైతు నాయకులకు పూల మాలలు వేసి సంగిభావం తెలియజేశారు. జువ్వాడి కృష్ణ రావు మాట్లాడుతూ రైతుల నిజమైన డిమాండ్ లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే నెరవేర్చాలని అన్నారు.

## ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన పిల్లలకు ప్రశంస పత్రాలు అందజేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్, జెడ్పీ చైర్మన్ దావ వసంత



జగిత్యాల, మార్చి, 03 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణంలోని మిని స్టేడియం లో ఇటీవల జరిగిన 1000 మంది మహిళలతో బుల్లెట్ బండి సాంగ్ చేసి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన పిల్లలకు ధర్మపురి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ ప్రశంస పత్రాలు అందజేసినారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## మార్పులు

**పెదనాన్న**

నేను హైస్కూల్లో చదువుకుంటున్నప్పుడు మా పెదనాన్న కుటుంబం జగిత్యాలకు రావడం మాకు బాగా ధైర్యాన్నిచ్చింది. మా మేనమామ బెదిరింపులకు అడ్డుకట్ట పడింది. మా మేనమామకు మా పెదనాన్న అంటే భయం, భక్తి. వారిద్దరు కలిసి అనేక తత్వాలు చర్చించుకునేవారు. మా పెదనాన్న పెద్దకొడుకు మిట్టపెల్లి లింబగిరి అన్న మెట్‌పెల్లి ఖాదీగ్రామోద్యోగ ప్రతిష్టాన్, జగిత్యాల బ్రాంచికి బదిలీ అయ్యాడు. కొన్నాళ్ళు మా ఇంట్లో వున్నారు. ఆ తరువాత సమీప ఇంట్లోకి మారి రోజూ ఉదయం, సాయంత్రం కలుసుకునే వాళ్ళం. అలా బాల్యంలో పెదనాన్న ప్రభావం నాకు తెలియకుండానే నాపై పడింది. 1960లలో అరిగె రామస్వామి, పిన్నంశెట్టి చిన్నయ్య, జగిత్యాల మోచిబజార్ మార్కెట్ రోడ్డులోని హనుమాండ్ల చిన్నరాజం, చిన్నులు గారింట్లో కలిసినప్పుడు నేను రాసిన పద్యాలు చూపిస్తే మెచ్చుకుంటూనే కాస్త భయపెట్టారు. బీజాక్షరాలుంటాయని ఆరవ అక్షరంగా, 10వ అక్షరంగా ఫలానా ఫలానా అక్షరాలు పెట్టి రాస్తే అది జరిగి తీరుతుందని తమకున్న నమ్మకాలను, పరిజ్ఞానాన్ని నాకు పంచేసరికి భయం వేసింది. దాని కొనసాగింపుగా మా పెదనాన్న కూడా అలాంటివి చెప్తుండేవారు. ఒక పదం ఇప్పటికీ గుర్తు. ఒక కవిని కష్టపెట్టి మోసం చేసిన వ్యాపారిని 'ఓరోరి దొంతుల మల్లా! నీ యింట్లో పీనుగెల్లా!' అని రాసి పాడిన తరువాత దొంతుల మల్లయ్య నెలలోపే చనిపోయాడని చెప్తుండేవారు. మిడిమిడి జ్ఞానం పనికిరాదని వారు చెప్పిన దాని సారాంశం. స్కూల్లో ఈ బీజాక్షరాల గురించి ఏమి చెప్పలేదు. మా పెదనాన్న జీవితమంతా భావజాల రంగంలో హోల్‌టైమర్‌గా, తత్వగురువుగా వేలాది శిష్యులతో బతికిన క్రమం నాపై తెలియకుండానే ప్రభావం పడింది. వారి భావజాలం తత్వాల పాటల రూపంలో సాగేది. వారిలో ఎవరైనా చనిపోయిన సందర్భంగా, పెద్దకర్మల సందర్భంగా ఇలాంటి పోటీ గంటల తరబడి సాగేది. పాడినప్పుడు ఒక అర్థం స్పురిస్తే వేరే అర్థాలను మళ్లీ విప్పి చెపుతుండేవారు. దాన్ని మార్మిక సాంప్రదాయం అని అంటుండేవారు. సామాన్యులకు కేవలం పైపై అర్థమే స్పురిస్తుందని లోతుల్లోకి వెళ్లి గురుబోధను అర్థం చేసుకున్న వారే సార్ధక జన్ములు అనేవారు. మెట్‌పల్లి ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్ఠాన్ వారి శాఖ మూడు ఖనీల ప్రాంతం నుండి మా ఇంటి పక్కకు వచ్చింది. బుక్క లక్ష్మి నర్సయ్య ఇంట్లో పెట్టారు. మా క్లాస్‌మేట్ రమేష్, వాళ్ళ నాన్న హనుమంతు సన్నిహితులయ్యారు. వాళ్ళ అమ్మ చపాతీలు చేసేది. పిల్లలను వరుసగా కూర్చోబెట్టి పల్లేలు పెట్టేది. ఆ తర్వాత చపాతీలు పెనంమీద కాల్చి ఒక్కొక్కటి ఒక్కొక్కటి ఒకొక్క పల్లెంలో వేస్తుండేది. అది మాకు వింతగా తోచేది. వండిన తర్వాత కుండలోనుండి పెట్టుకుని తినడం మాకు అలవాటు. వాళ్ళు వండకముందే ప్లేట్లు పెట్టి రొట్టెలు చేసుకుంటూ ఒక్కొక్కటి వేసుకుంటూ పోవడం వింతగా ఉంది. వాళ్ళు బదిలీ అయిపోయాక మా పెదనాన్న పెద్ద కొడుకు లింబగిరి అన్న బదిలీ అయి వచ్చాడు. మా ఇంట్లోనే నామమాత్రపు కిరాయి ఇచ్చేవాడు. మా చిన్నప్పుడు ఇల్లు కిరాయి ఎంతో ఆధారం. రెండు పోర్షన్లు కిరాయికి ఇచ్చి, ఒక పోర్షన్‌లో ఉండేవాళ్ళం. మా లింబగిరి అన్నకు ఆర్ఎస్ఎస్ అంటే ప్రాణం. ఆయన హిందీ పరీక్ష పాసై హిందీ పండిట్‌గా కొంతకాలం పని చేశాడు. హిందీ పండిట్‌కన్నా ఖాదీబండార్ ఉద్యోగంలో ఐదు, పది రూపాయలు ఎక్కువ జీతం ఇచ్చేవారు. దాంతో ఆ ఉద్యోగం వదిలేసి ఖాదీ బండార్‌లో చేరాడు. తర్వాత చాలాకాలం హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్ రోడ్డు నెం. 9లో మెట్‌పెల్లి ఖాదీ గ్రామోద్యోగ హైదరాబాద్ కార్యాలయంలో మేనేజర్‌గా పనిచేసి రిటైరయ్యాడు. రిటైరయ్యేనాటికి హిందీ పండిట్‌ల జీతాలు ఐదారు రెట్లు పెరిగాయి. మా అన్న జీతం బాగా కుదించుకుపోయింది. ఆ కష్టాలు వర్ణించనలవి కావు. ఎలుగందులలో ఒకాయన ఇలాగే అటెండర్‌కు ఐదు రూపాయలు జీతం ఎక్కువ ఉందని, టీచర్ ఉద్యోగం వదిలి అటెండర్‌గా చేరాడు. అటెండర్‌గా రిటైరయ్యాడు. టీచర్లకు జీతాలు పెరుగుతూ పోయాయి. అటెండర్ జీతం అతి తక్కువ. ఇలాగే మా ప్రాంతంలో టీచర్ ఉద్యోగానికి 80 రూపాయలు జీతం ఉన్నప్పుడు బొంబాయిలో బట్టల మిల్లులో పని చేస్తే 200 రూపాయల దాకా గిట్టుబాటు అయ్యేది. అలా చాలామంది బొంబాయికే ప్రాధాన్యత ఇచ్చారు. కాలక్రమంలో టీచర్ల జీతాలు ఐదంకెలకు పైగా పెరిగాయి. బట్టలమిల్లు కార్మికులు ఉన్న ఉపాధి కోల్పోయి పొట్ట చేతపట్టుకొని ఇల్లు చేరారు. ఈ చరిత్రను 'వరుసలు', 'వారసత్వం' కథల్లో చిత్రించాను.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## మరమ్మతుల పేరుతో రోడ్లు అన్ని గుంతల మయం: బిజెపి నేత జ్ఞానేంద్ర ప్రసాద్



శేరిలింగంపల్లి – ప్రజాపాలన /న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మదినాగూడ రామకృష్ణ నగర్ లో కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు బీజేపీ నాయకులతో కలసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేంద్ర ప్రసాద్ పర్యటించారు. ఈ సందర్భంగా జ్ఞానేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మరమ్మతుల పేరిట రోడ్లు మొత్తం గుతాల మాయనికి గురిచేశారు. చాలా కాలంగా డ్రైనేజీ సమస్యలకు ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అని అన్నారు. ఎక్కడికక్కడ పూర్తి కానీ రోడ్లతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. అలాగే ముఖ్యంగా డ్రైనేజీ గుంతలు ప్రమాదకరాంగా ఉన్నాయని అన్నారు. తదనంతరం ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వెంటనే అధికారులు స్పందించి ప్రజా సమస్యలను పూర్తి చెయ్యాలని బీజేపీ తరపున డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రావు, నాయకులు మనోహర్,రవి గౌడ్, వర ప్రసాద్, కోటేశ్వరరావు,రవి,నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి వైకుంఠ ట్రస్ట్ క్యాలెండర్ ఆవిష్కరణ



రాయికల్ ,మార్చి 3బీ( ప్రజా పాలన ప్రతినిధి): రాయికల్ పట్టణ కేంద్రంలో శ్రీ సాయి ట్రస్ట్ 2022 నూతన సంవత్సర క్యాలెండర్ ను ట్రస్టు జాతీయ అధ్యక్షులు డాక్టర్ రవి కిరణ్ యాదవ్ సూచన మేరకు రాయికల్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ హనుమాన్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నరాజరెడ్డి, మున్సిపల్ కమిషనర్ గంగుల సంతోష్ కుమార్ చేతులమీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ప్రస్తుత సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ ,టి .వై .ఎం .ఎం. ఎస్ .యు .రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ ,మండల శాఖ అధ్యక్షులు రెబాస్ మల్లయ్య యాదవ్, రాజేష్ యాదవ్ ,ఆసరి మల్లేష్ యాదవ్ ,దాన వేణి చిన్న మల్లయ్య యాదవ్ ,జక్కుల స్వామి యాదవ్ ,వంశీ యాదవ్, తిరుపతి యాదవ్ ,రవి యాదవ్ ,వెంకటేష్ యాదవ్ , యాదవ్ మహేష్ ,యాదవ సభ్యులంతా పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి రథోత్సవం



సారంగాపూర్, మార్చ్ 03 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ పెంబట్ల శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి రథోత్సవం గురువారం రోజున అంగారంగా వైభవంగా జరిగింది. భక్తులు పసుపు కుంకుమ పూలు పండ్లు కొబ్బరికాయలతో మొక్కలు చెల్లించుకున్నారు. శివసత్తుల పునాకాలు పులుల వేషధారణాలు పోతురాజుల నాట్యాలు ఒగ్గు డోలు డప్పు చప్పుళ్ళు హరహర మహాదేవ శంభో శంకర శివశివ అంటూ ఆనందోస్థావాలతో భుకగుళాలతో భక్తులు అధిక సంఖ్యలో రథంపై కొబ్బరికాయలు కొడుతూ మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో భాగంగా వైశ్యులు వాసవి ట్రస్ట్ ఆధ్వర్యంలో వేల మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి ఎంపీపీ కొల జమున వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్ ఈవో కొస్నా కాంతారెడ్డి వ్యవస్థాపక ధర్మకర్త పోరండ్ల శంకరయ్య బీజేపీ నాయకుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ సర్పంచులు బొడ్డుపల్లి రాజన్న ఆకుల జమున గుర్రాల రాజేందర్ రెడ్డి ఢిల్లీ రామారావు ఏలేటి నర్సింహారెడ్డి జోగినపల్లి సుధాకర్ రావు కొలుముల రమణ కొండ్ర రాంచందర్ రెడ్డి రాజిరెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ధర్మకర్తలు వాసవి ట్రస్ట్ సభ్యులు ఆనంద్ మల్లికార్జున్ కాసం ఈశ్వర్ ఏలగందుల అనిల్ కుమార్ కాసం మల్లేశం ధర్మకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ సిఐ కృష్ణకుమార్ స్థానిక ఎస్సై జాడి రామకృష్ణ వివిధ మండలాల ఎస్సైలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పట్లూరులో ఆశవర్కర్స్ కు స్మార్ట్ ఫోన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే

**పట్లూరు సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్**



వికారాబాద్ బ్యూరో 03 మార్చి ప్రజాపాలన : ఆశవర్కర్లకు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ స్మార్ట్ ఫోన్లు అందజేశారని పట్లూరు గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆశ వర్కర్లు చేసే పని వివరాలను ఎప్పటికప్పుడు స్మార్ట్ ఫోన్ లో చేస్తారని పేర్కొన్నారు. అధికారులకు సమాచారిన్ని ఇచ్చిపుచ్చుకునేందుకు స్మార్ట్ ఫోన్ దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బట్టు లలిత, %జ%. ఎంపీపీ మోహనరెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు నాయబ్ గౌడ్, శ్రీనివాస్, పాండు, శివకుమార్, శంకర్, లక్ష్మయ్య, మల్లన్న మల్లేశం సర్పంచ్లు, ఎంపీటీసీలు,నాయకులు,రామేశ్వర్ అశోక్, యాదయ్య, అంజయ్య గౌడ్,సురేష్, షఫీ, అశోక్, గౌస్, గఫ్ఫార్ అధికారులు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు. 44 మందికి స్మార్ట్ ఫోన్ లు ఇవ్వడం జరిగింది. వివిధ గ్రామాల లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.

## అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలలో అంగన్ వాడి టీచర్లకు, ఆయాలకు చీరలు పంపిణీ చేసిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జెడ్పీ చైర్మెన్ దావ వసంత



జగిత్యాల, మార్చి, 03 ( ప్రజాపాలన ప్రతినిధి): జిల్లా ధర్మపురి ఎస్ హెచ్ గార్డెన్స్ లో ధర్మపురి నియోకవర్గంలోని అంగాన్ వాడి టీచర్లకు మరియు ఆయాలకు చీరలు పంపిణీ చేసి ఆనంతరం అంతర్జాతీయ మహిళ దినోత్సవం పోస్టర్ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జెడ్పీ చైర్మెన్ దావ వసంత సురేష్ ఆవిష్కరంచిన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ చైర్మన్ సత్తమ్మా, జెడ్పీటీసీలు అరుణ, బాధినేని రాజేందర్, ఎంపిపి చిట్టిబాబు, ఎఎంసి చైర్మెన్ రాజేష్ డిడబ్ల్యు ఓ నరేష్, ఎస్సి కార్పొరేషన్ ఈడి లక్ష్మి నారాయణ, డిఆర్డిఆర్ డిఓ వినొద్ మరియు ఆధికారులు, ప్రజాప్రతినిధులు అంగాన్ వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## సి సి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ: ఎంపీపీ జజాల భీమేశ్వరి



ఇబ్రహీంపట్నం, మార్చి 3 ( ప్రజా పాలన ప్రతినిధి ): మండలంలోని వర్ష కొండ గ్రామం లో వడ్డెర కాలని వెళ్లె రహదారికి జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద మంజూరు ఆయన నిధులతో సీసీరోడ్డు నిర్మాణానికి ఎంపీపీ శ్రీమతి జాజాల భీమేశ్వరిభూమి పూజ చేసినారు. ఇట్టి కార్యక్రమములో వైస్ ఎంపీపీ నోముల లక్మరెడ్డి,సర్పంచ్ దొంతుల శ్యామల,తుక్కారం ఎంపీటీసీ ఫారం మండల అధ్యక్షుడు పొన్న కంటి చిన్న వెంకటి. తిమ్మని రాములు, ఉపసర్పంచ్ మంగిలి పెల్లి లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దోమకొండ చిన్న రాజన్న. వార్డు నెంబర్ అశోక్. టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తోకల శేఖర్. నాయకులు జాజాల జగన్ రావు. కంఠం రమేష్, మామిడి సురేష్ రెడ్డి. తుకారాం. నేమురీ సత్యనారాయణ, జెడి సుమన్, కుమ్మరి రాజేందర్. దోస సామిల్. తధితర నాయకులు పాలుగొన్నారు.

## విద్యార్థులచే విజ్ఞాన ప్రదర్శన

ఇబ్రహీంపట్న మార్చి 2 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండల పరిధిలో చర్ల పటేల్ గూడా జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో నందు పాఠశాల విద్యార్థులచే విజ్ఞాన ప్రదర్శన జరుపబడుతుంది మండల అభివృద్ధి అధికారి శ్రీకాంత్ కిరణ్ తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ కృపేష్ విజ్ఞాన ప్రదర్శన స్థానిక మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక సభ్యులు గ్రామ సర్పంచ్ మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు కావున ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు యువతీ యువకులు పూర్వ విద్యార్థినీ విద్యార్థులు హాజరుకావాలని మండల అభివృద్ధి అధికారి శ్రీకాంత్ కిరణ్ కోరారు.

## భట్టి విక్రమార్క పాదయాత్రలో పాల్గొన్న మధిర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



మధిరమార్చి 3 తేదీ ప్రజా పాలన ప్రతినిధి మధిర నియోజకవర్గపరిధిలో మండల కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలోముదిగొండ మండలం లో ఐదవ రోజు జరుగుతున్న లిపీపుల్స్ మార్చ్లి మహా పాదయాత్ర లో భాగంగా పదం పదం కలుపుటకు మీకు మేమున్నామంటూ మధిర మండలం నుండి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరం శెట్టి కిషోర్లి మధిర మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లితూమాటి నవీన్ రెడ్డిలి సైదలిపురం సర్పంచ్ లిపులి బండ్ల చిట్టిబాబులి మధిర మండల ఐఎన్టియుసి అధ్యక్షుడు లికోరంపల్లి చంటిలి మధిర పట్టణ కాంగ్రెస్ నాయకులు లిపారుపల్లి విజయ్ కుమార్లి లిమాజీ సర్పంచ్ కర్నాటి రామారావులి మొదలగు వారు పాల్గొన్నారు

## పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజలు తోడ్పాటు అందించాలి: సర్పంచ్ రవీంద్ర



బోనకల్ ,మార్చి 3 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టిన మన ఊరు మన బడి ప్రణాళిక వలన విడుదలయ్యే అభివృద్ధి నిధుల మూలంగా ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మారబోతున్నాయని బ్రాహ్మణ పల్లి సర్పంచ్ జెర్రిపోతుల రవీంద్ర గురువారం ప్రాథమిక పాఠశాల బ్రాహ్మణపల్లి లో జరిగిన సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకొని పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిదామని గ్రామంలో దాతలు ఎవరైనా ఉంటే విరాళాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ తాటికొండ శేషయ్య, ప్రధానోపాధ్యాయులు గుగు లోతు రామకృష్ణ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రవికిరణ్, జంగం అర్లప్ప, ఉపాధ్యాయులు శశి కుమార్, మురళి మోదుగు, పెంజిన్, కొంగర వెంకట కృష్ణ, మందడపు రమ, చావా గోపాలకృష్ణ, కొంగర శ్రీకాంత్ మోదుగు యస్లీజియన్, మందడపు నరసింహారావు, వంగల ప్రభాకర్ పాల్గొన్నారు.

## శ్రీ దివ్య షిరిడి సాయిబాబా మందిరము నందు సాయి ప్రసాదం అన్నదానంవితరణ



మధిర మార్చి 3 ప్రజాపనుల ప్రతినిధి మధిర మున్సిపాలిట పరిధిలో సాయి సన్నిధిలో శ్రీ ప్లవ నామ సంవత్సరం, పాల్గుణ మాసం మహా శివరాత్రి మహొత్సవాల పుణ్య దినం 3 వ రోజు గురువారం, పాల్గుణ మాసం, పాడ్యమి శ్రీ దివ్య షిర్డీ సాయిబాబాదేవాలయం మందిరము నందు సాయి ప్రసాదం దాతలు అబ్బూరి రామకృష్ణ, సంధ్యారాణి,సర్పంచ్ ఆత్కూరు గ్రామంకుమారులు అబ్బూరి పవన్, రామన్‌చే ఆనప్రసాదం వితరణ చేసినాఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఈ సందర్భంగా ఆలయ కమిటీ మాట్లాడుతూ ప్రతి గురువారం సాయంత్రం పల్లకి సేవ భజన ఉంటుందని దాతల సహకారంతో అన్నదానం చేయడం కార్యక్రమం జరుగుతుందనివారు తెలిపారు కార్యక్రమంలో శ్రీ దివ్య షిరిడి సాయిబాబా భక్తులు, అబ్బూరి రామన్,సత్యవతి, పబ్బతి నాగేశ్వరరావు, మైలవరపు రాము, భక్తులుచే అన్నదాన వితరణ చేసినారు మరియు కమిటీ సభ్యులు, ఆచార్యులు పాల్గొన్నారు.

## డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ అభివృధి పనులు పక్కగా పూర్తి చేస్తాం

**వి.జగదీశ్వర్ గౌడ్,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్**



శేరిలింగంపల్లి –ప్రజాపాలన/ న్యూస్ హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ,బస్తి అభివృద్ధికి కృషి చేస్తామని,తమ దృష్టికి వచ్చే ప్రతి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ తెలియజేశారు. ఈరోజు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హాఫీజ్ పెట్ గ్రామం,యూత్ కాలనీ నందు స్థానిక బస్తి అసోసియేషన్ సభ్యులు,నాయకులతో కలిసి మైనారిటీ స్మశానవాటికను పరిశీలించారు,నూతనంగా చేపట్టాల్సిన సీసీ రోడ్డు అభివృధి పనులను నాయకులతో కలిసి సమీక్షించారు.. ఈ కార్యక్రమంలో నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,మస్జీద్ సద్దార్ మున్నా,నాయకులు సయ్యద్ తయ్యార్ హుస్సేన్, షేక్ సాబేర్, షేక్ జామీర్,చంద్ పాషా,సయ్యద్ ఇమ్రాన్,నాయీమ్,జకీర్,జామీర్ తదితరులు పాల్గొన్నారు..



## అంతా త్రివిక్రమ్ చేతిలోనే ఉంది అన్నాయ్!



త్రివిక్రమ్ – సునీల్ ఇద్దరూ కూడా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టక ముందు నుంచే మంచి ఫ్రెండ్స్. ఇద్దరూ కలిసే ఇండస్ట్రీకి వచ్చారు .. ఇద్దరూ కలిసే అవకాశాల కోసం ప్రయత్నించారు. ఇద్దరూ ఒకే రూమ్ లో ఉంటూ సినిమా కష్టాలను అనుభవించారు. ఆ తరువాత రచయితగా త్రివిక్రమ్ .. కమెడియన్ గా సునీల్ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. సునీల్ కోసం త్రివిక్రమ్ విభిన్నమైన .. విలక్షణమైన పాత్రలను క్రియేట్ చేశాడు. ఆ పాత్రలన్నీ కూడా సునీల్ ను నెక్స్ట్ లెవెల్ కి తీసుకుని వెళ్లాయి. ఇప్పటికీ ప్రేక్షకులు ఆ సన్నివేశాలను తలచుకుని నవ్వుకుంటూనే ఉంటారు. 'నువ్వు నాకు నచ్చావ్' .. 'నువ్వే నువ్వే' .. 'మల్లీశ్వరి' .. 'అతడు' .. 'మన్మథుడు' వంటి సినిమాలు ఆ జాబితాలో మనకి కనిపిస్తాయి. అలా రచయితగాను .. దర్శకుడిగాను ఎప్పటికప్పుడు సునీల్ కోసం డిఫరెంట్ పాత్రలను సృష్టిస్తూ ముందుకువెళ్లాడు. తనని తాను నిరూపించుకుంటూ స్నేహితుడిని కూడా నిలబెట్టడమనేది త్రివిక్రమ్ విషయంలో స్పష్టంగా కనిపిస్తుంది. సునీల్ కి హీరో వేషాలు వెతుక్కుంటూ వచ్చేలా త్రివిక్రమ్ చేయగలిగారు. హీరో వేషాల వైపు వెళ్లిన సునీల్ అక్కడ కూడా కొంతకాలం పాటు తన జోరును చూపించాడు. కొన్ని హిట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు కదా .. సునీల్ కి హీరోగా ఫ్లాపులు పడటం మొదలైంది. వాటి నుంచి బయటపడటానికి ఆయన ఎంతగా ప్రయత్నించినా కుదరలేదు. దాంతో ఆయన మళ్లీ కమెడియన్ తన ప్లేస్ ను వెతుక్కుంటూ వెనక్కి వచ్చేశాడు. అప్పుడు కూడా ఆయన కమెడియన్ గా తనకి మంచి బ్రేక్ ఇచ్చే పాత్రల కోసం త్రివిక్రమ్ ను ఆశ్రయించవలసి వచ్చింది. త్రివిక్రమ్ కూడా ఆయనకి 'అరవింద సమేత' .. 'అల వైకుంఠపురములో' అవకాశం ఇచ్చాడు. ఈ సినిమాల్లో సునీల్ నటించాడు అనడం కంటే కనిపించాడు అని చెప్పడమే కరెక్ట్. ఇక రీసెంట్ గా వచ్చిన 'భీమ్లా నాయక్'లోను సునీల్ కి త్రివిక్రమ్ ఒక రోల్ ఇచ్చాడు. అయితే సునీల్ చేసిన సీన్స్ ఎడిటింగ్ లో లేపేయడం వలన కేవలం ఒక్క పాటలో మాత్రమే కనిపించాడు. ఈ మూడు సినిమాలలో సునీల్ చేసిన పాత్రలు కమెడియన్ గా ఆయన కెరియర్ కి ఎంతమాత్రం హెల్ప్ కాలేకపోయాయి. పూర్వవైభవాన్ని అందుకోవాలని ఆరాటపడుతున్న సునీల్ కి నిరాశనే మిగిల్చాయి. ఇక త్రివిక్రమ్ తన తాజా చిత్రాన్ని మహేశ్ బాబుతో చేయడానికి రెడీ అవుతున్నాడు. ఈ సినిమాలోనైనా సునీల్ కోసం ఆయన ఒక డిఫరెంట్ రోల్ క్రియేట్ చేస్తాడేమో చూడాలి. లేదంటే ప్రస్తుతం సునీల్ వెళుతున్న మార్గంలో అలా కంటిన్యూ కావలసిందే.

## ఇంట్రెస్టింగ్ గా అనుపమ "బటర్‌ఫ్లై" టీజర్




బబ్లీ నటి అనుపమ పరమేశ్వరన్ లీడ్ రోల్ లో బటర్‌ఫ్లైలో కనిపించనుంది. ఘంటా సతీష్ బాబు రచన మరియు దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని జెన్ నెక్స్ట్ మూవీస్ సంస్థ నిర్మిస్తోంది. ఈరోజు ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. డైలాగ్ లేని టీజర్‌లో అనుపమ ఇద్దరు పిల్లలకు తల్లిగా కనిపించింది. ఒకరోజు, పిల్లలు తప్పిపోయారు మరియు ఆ తర్వాత, ఆమె వారి కోసం వెతకడం ప్రారంభించింది. తన పిల్లలను ఎవరు కిడ్నాప్ చేసారు, దాని వెనుక ఉన్న వ్యక్తిని అనుపమ ఎలా కనిపెట్టింది అనేది మనం మెయిన్ సినిమాలో చూడాల్సిన కథ. అర్విజ్ మరియు గిడియన్ కట్టా నేపథ్యం టీజర్ ను మరింత ఆసక్తికరంగా మార్చింది. థ్రిల్లర్‌గా సినిమా ఉండబోతోందని టీజర్‌ను బట్టి తెలుస్తోంది. అనుపమకు ఛాలెంజింగ్ రోల్స్ లో ఇదొకటి అనేది టీజర్ చూసి చెప్పొచ్చు. నిహాల్ కొదటి కూడా సినిమాలో భాగమయ్యాడు. నటి భూమికా చావ్లా కీలక పాత్రలో కనిపించనుంది. బటర్‌ఫ్లై విడుదల తేదీని మేకర్స్ త్వరలో వెల్లడిస్తారు.

## శ్యామ్ సింగరాయ్ కోసం ఇద్దరు స్టార్ హీరోల పోటీ





నాని హీరోగా సాయి పల్లవి మరియు కృతి శెట్టి హీరోయిన్స్ గా నటించిన శ్యామ్ సింగరాయ్ సినిమా ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. నాని ద్విపాత్రాభినయం చేసిన ఈ సినిమాకు రాహుల్ సంకీర్త్యన్ దర్శకత్వం వహించిన విషయం తెల్సిందే. సినిమా కరోనా పరిస్థితుల నడుమ విడుదల అయ్యి కూడా మంచి వసూళ్లు దక్కించుకుంది. ఈ సినిమాను హిందీలో డబ్ చేసి భారీ ఎత్తున విడుదల చేయాలని భావించారు. కాని శ్యామ్ సింగరాయ్ సినిమాను డబ్బింగ్ చేసి విడుదల చేయడం కంటే రీమేక్ చేస్తే బాగుంటుందనే అభిప్రాయంకు మేకర్స్ వచ్చారు. బాలీవుడ్ ప్రముఖ నిర్మాతలు సైతం శ్యామ్ సింగ రాయ్ రీమేక్ రైట్స్ ను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించారు. ఎట్టకేలకు శ్యామ్ సింగ రాయ్ సినిమా హిందీ రీమేక్ కు సంబంధించిన చర్చలు తుది దశకు వచ్చాయి. బాలీవుడ్ దర్శకుడు ఈ సినిమా రీమేక్ ను చేయబోతున్నాడట. ఈ రీమేక్ కోసం బాలీవుడ్ కు చెందిన ఇద్దరు హీరోల పేర్లు పరిశీలిస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. వారు ఇద్దరు కూడా ఈ రీమేక్ పై చాలా ఆసక్తిగా ఉన్నారట. కాని ఎవరి డేట్లు కుదురుతాయి అనేది తేల్చి ఆ తర్వాత ఒకరిని ప్రకటించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. అజయ్ దేవగన్ మరియు షాహిద్ కపూర్ లు ఆ జాబితాలో ఉన్నారు. తెలుగు సినిమాలను రీమేక్ చేస్తే ఎలాంటి ఫలితాలు వస్తున్నాయో తెల్సిందే. అందుకే ఆ ఇద్దరు కూడా శ్యామ్ సింగ రాయ్ సినిమా కోసం పోటీ పడుతున్నారనే వార్తలు వస్తున్నాయి. నాని పాత్రను హిందీలో షాహిద్ కపూర్ చేస్తే బాగుంటుందనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. నాని నటించిన జెర్సీ సినిమా రీమేక్ కు మంచి రెస్పాన్స్ ఉంది. ఇంకా విడుదల కాకుండానే జెర్సీ సినిమా సూపర్ హిట్ అన్నట్లుగా హిందీ ఇండస్ట్రీ వర్గాల వారు చర్చించుకుంటున్నారు. ఈ సమయంలో శ్యామ్ సింగ రాయ్ పై ఆసక్తికర చర్చ జరుగుతోంది. శ్యామ్ సింగరాయ్ సినిమా పూర్వ జన్మల నేపథ్యంలో కథ సాగుతోంది. సినిమాలో నాని ద్విపాత్రాభినయం చేశాడు. శ్యామ్ సింగ రాయ్ ఒక రచయిత. ఆయన మళ్లీ ఈ కాలంలో జన్మించడం.. ఆయన రచనలు మళ్లీ వెలుగులోకి రావడం జరుగుతుంది. పూర్వ జన్మ గుర్తుకు వచ్చిన హీరో ఆ జన్మలో తన భార్య కోసం వెళ్లడం కూడా ఆసక్తికరంగా చూపించారు. దర్శకుడు ఒక విభిన్నమైన కాన్సెప్ట్ ను చాలా సహజంగా చూపించే ప్రయత్నం చేసి సఫలం అయ్యాడు. అందుకే ఈ సినిమా హిందీలో తప్పకుండా రీమేక్ అయ్యి మంచి విజయాన్ని అందుకునే అవకాశం ఉందంటున్నారు.

## పవన్ కళ్యాణ్ పై లీకులిస్తానని హరీష్ హామీ?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. త్రివిక్రమ్ – సాగర్ చంద్రతో కలిసి భీమ్లా నాయక్ తో బంపర్ హిట్ కొట్టాడు. తదుపరి త్రివిక్రమ్ – సుజీత్ కాంబినేషన్ తో మరో రీమేక్ కోసం సన్నాహకాల్లో ఉన్నాడు. అయితే అంతకుముందే స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ తో భవధీయుడు భగత్ సింగ్ అనే సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. చాలా రోజుల క్రితమే ఈ చిత్రాన్ని ప్రకటించారు. ఎట్టకేలకు ఈ సమ్మర్ లో సెట్స్ పైకి వెళుతోందని సమాచారం. ఈరోజు హరీష్ శంకర్ భీమ్లా నాయక్ సెట్స్ నుండి ఒక త్రోబ్యాక్ చిత్రాన్ని పంచుకున్నారు. దానికి "అబ్బాయిలు ఈ చిత్రాన్ని గుర్తుంచుకోండి. సమయం దొరికినప్పుడు ఈ ఉత్తేజకరమైన సంభాషణను పంచుకుంటాను" అని వ్యాఖ్యను జోడించారు. పవన్ కళ్యాణ్ అభిమానులకు హరీష్ శంకర్ హ్యాపీ న్యూస్ చెప్పినట్లుగా కనిపిస్తోంది. అది ఏమిటనేది ప్రస్తుతానికి సస్పెన్స్ గా ఉంచారు. సోషల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ ని హరీష్ శంకర్ ఎలా చూపిస్తాడో చూడాలి. పవన్ కోసం అతడు కాప్ స్టోరి రాసాడా? లేక ఇంకేదైనా సంథింగ్ రాసాడా? అన్నదానిపై రకరకాల ఊహాగానాలు సాగుతున్నాయి.

**పాన్ ఇండియా ప్రయత్నమేనా?**

ఇంతకుముందు కూడా హరీష్ శంకర్ తన ట్విటర్ ప్రొఫైల్ లో దీనికి సంబంధించిన కీలకమైన సమాచారాన్ని అందించారు. ప్రస్తుతం అన్ని పనులు జరుగుతున్నాయని దర్శకుడు హరీష్ ట్విట్టర్ లో స్పష్టం చేశారు. హరీష్ ట్విట్టర్ లో వాయిస్ నోట్ ను షేర్ చేశారు. హాయ్ గైస్.. భవదీయుడు భగత్ సింగ్ అప్ డేట్ ల కోసం చాలా మంది నన్ను అడుగుతున్నారు. సినిమాలో టైమింగ్ తో పాటు.. సినిమా టైమింగ్ కూడా అంతే ముఖ్యం అని నేను నమ్ముతున్నాను. అతి త్వరలో ఈ చిత్రానికి సంబంధించిన అన్ని వివరాలను మీతో పంచుకుంటాను. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన అన్ని పనులు జరుగుతున్నాయి. మీ సహనం మద్దతు కి చాలా ధన్యవాదాలు అని అన్నారు. అంతకంతకు ఆలస్యమవుతుండడం వల్లనే హరీష్ పై అభిమానుల ఒత్తిడి పెరుగుతోంది. అందుకే ఇలా వివరణ ఇచ్చాడని భావించారు. అలాగే పవన్ కోసం హరీష్ కూడా పాన్ ఇండియా కంటెంట్ రెడీ చేస్తున్నాడన్న టాక్ వినిపిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

**వీరమల్లు గెటప్ ఛేంజ్**

పవన్ ప్రస్తుతం తన తదుపరి ప్రాజెక్ట్ హరి హర వీర మల్లుపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టారని తెలిసింది. ఇది చాలా కాలం నుండి చిత్రీకరణ దశలో ఉంది. కోవిడ్ వల్ల షెడ్యూల్స్ ఆలస్యమయ్యాయి. ఫిబ్రవరి చివరి వారం నుంచి ఈ ప్రాజెక్ట్ కోసం పవన్ తన డేట్స్ కేటాయించారు. ఈ షెడ్యూల్ లోనే హరిహర వీరమల్లు సినిమా షూటింగ్ ను సొంతం పూర్తి చేయాలని పవన్ భావిస్తున్నాడు. క్రిష్ ఈ చిత్రానికి దర్శకుడు కాగా.. ఈ చిత్రం పీరియాడిక్ యాక్షన్ డ్రామా. భారతదేశంలో ప్రవేశించిన బ్రిటీష్ వారి దోపిడీ నేపథ్యం.. కోహినూర్ వజ్రం.. నెమలి సింహాసనం దొంగతనం నేపథ్యంలో కొన్ని ఫిక్షనల్ ఎలిమెంట్స్ తో ఈ సినిమా కంటెంట్ ఉంటుందని ఇంతకుముందు టాక్ వినిపించింది. ఇది భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా కేటగిరీలో తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తోంది. పవన్ స్నేహితుడు ఏఎం రత్నం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## సూర్య "ఈటి" పై దర్శకుడి రిక్వెస్ట్ వైరల్..!




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య హీరోగా ప్రియాంకా మోహన్ హీరోయిన్ గా నటించిన లేటెస్ట్ చిత్రం "ఈటి"(ఎవరికీ తలవంచడు). దర్శకుడు పాండిరాజ్ తెరకెక్కించిన ఈ సాలిడ్ యాక్షన్ మాస్ డ్రామా నుంచి నిన్ననే అన్ని భాషల ట్రైలర్స్ అయ్యి మంచి రెస్పాన్స్ ని అందుకున్నాయి. అయితే ఈ సినిమాకి సమందించి మేకర్స్ నిన్న ఒక ప్రెస్ మీట్ ని కూడా పెట్టారు ఇందులో సూర్య సహా దర్శకుడు పాండిరాజ్ తదితలు కూడా చాలా ఉత్సాహంగా పాల్గొని తమ సినిమాపై ఇంట్రెస్టింగ్ అంశాలు తెలిపారు. అయితే ఇందులో దర్శకుడు పాండిరాజ్ సూర్య అభిమానులకి మరియు సినిమా చూసే ఆడియెన్స్ కి ఒక రిక్వెస్ట్ వ్యక్తం చేశారు. ఈ సినిమా చూసిన తర్వాత ఆడియెన్స్ కానీ అభిమానులు గాని క్లైమాక్స్ కోసం మాత్రమే ఎవరికీ రివీల్ చెయ్యకండి అని చెప్పడం ఇపుడు అత్యంత ఆసక్తికరంగా మారింది. అంటే క్లైమాక్స్ లో ఎలాంటి ట్విస్ట్ ఉంటుందో అని ఇప్పుడు నుంచే మంచి ఎగ్జైట్మెంట్ రేగగా దర్శకుడి రిక్వెస్ట్ మాత్రం ఇప్పుడు మంచి వైరల్ గా మారింది.

## పెళ్లి పీటలెక్కబోతున్న తాప్సీ..
### డేట్ కూడా ఫిక్సైందట!?



కె.రాఘవేంద్ర రావు దర్శకత్వం వహించిన ఝుమ్మందినాదం చిత్రంతో సినీ కెరీర్ స్టార్ చేసిన అందాల భామ తాప్సీ.. ఫస్ట్ మూవీతోనే మంచి గుర్తింపు దక్కించుకుంది. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. టాలీవుడ్లో స్టార్ హీరోయిన్గా కొన్నాళ్లు సత్తా చాటింది. అయితే ఇక్కడ అవకాశాలు తగ్గుతున్న సమయంలో బాలీవుడ్కి మఖాం మార్చేసిన తాప్సీ.. అక్కడ ప్రయోగాత్మకమైన చిత్రాలు చేసి బాగానే నిలదొక్కుకుంది. ప్రస్తుతం బాలీవుడ్లో బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్లు టేకప్ చేస్తూ మస్తు బిజీగా గడుపుతున్న ఈ బ్యూటీ.. లాంగ్ గ్యాప్ తర్వాత తెలుగులో ఓ సినిమా చేసింది. అదే మిషన్ ఇంపాజిబుల్. స్వరూప్ ఆర్ఎస్జే దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మ్యాట్నీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై నిరంజన్ రెడ్డి అన్వేష్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 1న ఈ చిత్రం రిలీజ్ కానుందని మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. ఇదిలా ఉంటే.. తాప్సీ త్వరలోనే పెళ్లి పీటలెక్కబోతోందట. బ్యాడ్మింటన్ ఆటగాడు మాథియాస్ బోతో తాప్సీ ఎప్పటినుంచో ప్రేమాయణం నడుపుతున్న సంగతి తెలిసిందే. సోదరి షగున్ పన్ను ద్వారా మాథియాస్ బో తాప్సీకి పరిచయమయ్యాడు. ఆ పరిచయం కాస్త ప్రేమకు దారితీసింది. వీరి ప్రేమను పెద్దలు కూడా ఆంగీకరించారు. అయితే వీలు చిక్కినప్పుడల్లా వెకేషన్లకు చెక్కేసే తాప్సీ–మాథియాస్లు.. ఇప్పుడు పెళ్లి చేసుకుని వైవాహిక జీవితంలోకి అడుగు పెట్టాలని నిశ్చయించుకున్నారట. దీంతో కుటుంబసభ్యులు వీరి వివాహానికి డేట్ కూడా ఫిక్స్ చేశారని జోరుగా ప్రచారం జరుగుతోంది. మరి ఇందులో ఎంత వరకు నిజముందో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్
కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989